వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 13, జూన్ 2026 | 16 పేజీలు




2లో


## కాళేశ్వరం దేవస్థానానికి భారీ ఆదాయం

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి



16లో

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి





సైట్ విజిట్ సర్టిఫికెట్లతో సీఎం బంధువులకు సింగరేణి టెండర్లు

నాడు టిఆర్ఎస్ హయంలో మిగులు బడ్జెట్

నేడు కాంగ్రెస్ పాలల్లో అప్పుల్లో సింగరేణి

2లో

## సింగరేణి సంస్థను అధోగతి పాలు చేస్తున్న

# కాంగ్రెస్ సర్కార్..

### మాజీ ఆర్థిక మంత్రి హరీష్ రావు

భూపాలపల్లి, జూన్ 12, ప్రభాతవార్త మిగులు బడ్జెట్‌తో తులతూగిన సింగరేణి సంస్థను అధికారంలోకి వచ్చిన ఆనతి కాలంలోనే కాంగ్రెస్ పార్టీ అధోగతి పాలు చేసిందని మాజీ ఆర్థిక మంత్రి టిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం కాంగ్రెస్ హటావో సింగరేణి బచావో కార్యక్రమంలో భాగంగా కార్మికులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అంకెలతో సహా సింగరేణి కార్మికులకు సింగరేణి ప్రస్తుత పరిస్థితిని వివరించడం జరిగింది.

# ముగిసిన గడువు...

## ముమ్మరమైన తనిఖీలు

2లో







బస్సుల ఫిట్ నెస్ పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

సామర్థ్య పరీక్షలు చేయించకపోతే బస్సుల సీజ్

మొబైల్ స్క్వాడ్‌లు ఏర్పాటు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ జూనియర్ కళాశాలలు వేసవి సెలవుల అనంతరం జూన్ 1న పున ప్రారంభమయ్యాయి. ప్రథమ సంవత్సరం అడ్మిషన్స్ జరుగుతుండగా ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభించారు. లెక్చరర్లు ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఒకవైపు ప్రభుత్వ, మరోవైపు ప్రైవేటు కళాశాలల లెక్చరర్లు పోటీపడి ప్రచారాన్ని చేస్తున్నారు. అడ్మిషన్లు పెంచుకునేందుకు వివిధ కోణాల్లో ప్రయత్నాలు చేస్తున్నారు. జూన్ 15 పాఠశాలలు వేసవి సెలవుల అనంతరం పున ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ప్రైవేటు కళాశాలల, పాఠశాలల యాజమాన్యాలు బస్సులకు ఫిట్నెస్ పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది. సామర్థ్య పరీక్షలు నిర్వహించిన అనంతరమే బస్సులు రోడ్డు ఎక్కాలి. నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు వెనకాడేది లేదని మోటార్ వాహనాల అధికారులు స్పష్టం చేశారు.

## సింగరేణి సంస్థను అధోగతి
# పాలు చేస్తున్న కాంగ్రెస్ సర్కార్


సైట్ విజిట్ సర్టిఫికెట్లతో సీఎం బంధువులకు సింగరేణి టెండర్లు

నాడు టిఆర్ఎస్ హయంలో మిగులు బడ్జెట్

నేడు కాంగ్రెస్ పాలల్లో అప్పుల్లో సింగరేణి

మాజీ ఆర్థిక మంత్రి హరీష్ రావు

**భూపాలపల్లి, జూన్ 12, ప్రభాతవార్త** మిగులు బడ్జెట్ తో తులతూగిన సింగరేణి సంస్థను అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే కాంగ్రెస్ పార్టీ అధోగతి పాలు చేసిందని మాజీ ఆర్థిక మంత్రి టిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం కాంగ్రెస్ హటావో సింగరేణి బచావో కార్యక్రమంలో భాగంగా కార్మికులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అంకెలతో సహా సింగరేణి కార్మికులకు సింగరేణి ప్రస్తుత పరిస్థితిని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంకు భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర వెంకటరమణారెడ్డి అధ్యక్షత వహించగా మాజీ మంత్రులు జీవన్ రెడ్డి, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధు, పెద్ది సుదర్శన్ రెడ్డి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, తెలంగాణ వికలాంగుల సంక్షేమ సంఘం మాజీ రాష్ట్ర చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సాంబారి సమ్మారావ్, భూపాలపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బడిదల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం సింగరేణిలో 1000 కోట్ల స్కాం ఉత్పత్తిలో 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు స్కాం, భూపాలపల్లి ఏరియా లో 3 లక్షల 7 వేల మిలియన్ టన్నుల బొగ్గు నిల్వ ఉంది , సింగరేణిలో అనేక కుంభకోణాలు చేసి కొట్లాది రూపాయలను రేవంత్ రెడ్డి అనుచరులకు బంధువులకు కట్టబెట్టిందని ఆరోపించారు. సింగరేణిలో ప్రతి సోలార్ పవర్ స్కాం, డిజిల్ స్కామ్, ఎక్స్ ప్లోజివ్ స్కాం, ఓబీ రిమూవల్ స్కామ్, బొగ్గు ఉత్పత్తి స్కాం ఏ విధంగా వివరిస్తూ ఓబి రిమూవల్ లో కొత్తగా సైట్ విసిటింగ్ సర్టిఫికెట్ తీసుకొచ్చి అనుకూలమైన వారికి సైట్ విసిటింగ్ సర్టిఫికెట్ ఇప్పిచ్చి కాంట్రాక్ట్ ఇస్తున్నారు. దానిలో భాగంగానే రేవంత్ రెడ్డి బామ్మర్ది అయినా సృజన్ రెడ్డి శోధ కన్స్ట్రక్షన్స్ వచ్చేలా చేశారని అన్నారు. అదికూడా గత ప్రభుత్వంలో మైనస్ 10 లో బిడ్డింగ్ ఉండేది , ప్రస్తుత ప్రభుత్వం వారికి అనుకూలంగా ప్లస్ 13 కు బిడ్డింగ్ తో సొంతం చేసుకొని కోట్ల రూపాయల దండుకుంటున్నారు అన్నారు. అదేవిధంగా సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసే విషయంలో ఒక్క




మెగావాటు కరెంటు ఉత్పత్తికి సాధారణంగా 3 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. సింగరేణిలో ఒక్క మెగావాట్ కరెంటు ఉత్పత్తికి సుమారు 7 కోట్లు ఖర్చు చేసి అక్రమంగా కమిషన్లు తీసుకుంటున్నారు. ఉత్పత్తి చేసిన కరెంటు కొనుగోలుకు ఎలాంటి అనుమతులు అగ్రిమెంటు లేకుండా సోలార్ పవర్ ఉత్పత్తి చేయడం ప్రారంభించారని ఆరోపించారు. సింగరేణి వ్యాప్తంగా బొగ్గు నిల్వలు ఉత్పత్తి చేసినవి 40 లక్షల మెట్రిక్ టన్నులు నిల్వ ఉన్నాయని అన్నారు. భూపాలపల్లి ఏరియా లో మూడు లక్షల ఏడు వేల మిలియన్ టన్నుల బొగ్గు ఉందని అన్నారు . ఈ సందర్భంగా కార్మికులను ప్రశ్నిస్తూ మీ మైన్స్ పైన బొగ్గు ఉందా అని అడగగా లేదు అని సమాధానం ఇచ్చారు. రేపటి నుంచి మీ మైన్ మేనేజర్ ను జీఎంను నిలదీయాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు పర్యటిస్తున్నారని రోజువారి యావరేజ్ ఉత్పత్తి ఎక్కువగా ఉంటే తక్కువ చేసి చూపిస్తూ లోటును భర్తీ చేసే ప్రయత్నంలో ఉన్నారు . మట్టి కుప్పలపై బొగ్గులు పరుస్తూ కార్మికులను నాయకులను తప్పుదోవ పట్టించే ప్రయత్నంలో ఉన్నారు. అని అన్నారు. సింగరేణి అప్పుల విషయానికొస్తే టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాకముందే సుమారు 19 వేల కోట్ల రూపాయలు అప్పు ఉందని మేము 10 సంవత్సరాలలో 16 వేల కోట్ల రూపాయలు అప్పు చేసి సింగరేణికి ఎన్నో సంక్షేమ పథకాలను అందించామని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అతి కొద్ది కాలంలో 20వేల కోట్లకు పైగా అప్పుచేసి సింగరేణి అప్పుల ఊబిలోకి తీసుకొని వెళ్ళిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు రఘుపతిరావు, పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, గడ్డం కుమార్ రెడ్డి, పిన్ రెడ్డి రాజిరెడ్డి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు దేవరకొండ మధు, రత్నం అవినాష్, కౌన్సిలర్ రత్నం సుమాంజలి, నరేందర్ ఇతర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అంతకుముందు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు రాష్ట్ర నాయకులు కార్యకర్తలతో కలిసి భూపాలపల్లి ఏరియాలోని చేతికి ఓసిపి టు గని పరిశీలనకు వెళ్లగా సింగరేణి కామా పోలీస్ అధికారులు అడ్డుకున్నారు. రక్షణ సూత్రాలకు అనుగుణంగా అనుమతి నిరాకరిస్తున్నట్లు అధికారులు గని ప్రవేశానికి అడ్డుకోవడంతో పెను తిరిగి వచ్చారు.



# కాళేశ్వరం దేవస్థానానికి భారీ ఆదాయం

హుండీ కానుకలు రూ.48.25 లక్షలు...

పుష్కర ప్రసాదాలు, టికెట్ల ద్వారా ..97.27 లక్షలు...!..

ఈఓ మహేష్, ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ పర్యవేక్షణలో ముక్తీశ్వర స్వామి హుండీల లెక్కింపు...

**మహాదేవపూర్, జూన్ 12, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల కానుకల లెక్కింపును శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దేవస్థాన కార్యనిర్వహణాధి ఎస్. మహేష్ ఆధ్వర్యంలో హుండీల పర్యవేక్షణాధికారి, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ యం. అనిల్ కుమార్ సమక్షంలో ఆలయ హుండీలను విప్పి డబ్బులను లెక్కించారు.75 రోజుల్లో రూ. 48.25 లక్షల ఆదాయం:గడిచిన 2 నెలల 15 రోజులకు (75 రోజులు) గాను భక్తులు స్వామివారికి సమర్పించిన కానుకల ద్వారా దేవస్థానానికి రూ. 48,25,170/ (నలభై ఎనిమిది లక్షల ఇరవై ఐదు వేల నూట డెబ్బై రూపాయలు) నగదు ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. భక్తులు తమ మొక్కుల రూపంలో హుండీలలో ఈ కానుకలను సమర్పించారు.

**సరస్వతి అంత్య పుష్కరాల ద్వారా రూ. 97.27 లక్షలు:**

ఇటీవల మే 21, 2026 నుండి జూన్ 01, 2026 వరకు అత్యంత వైభవంగా జరిగిన సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా ఆలయానికి రికార్డు స్థాయి ఆదాయం సమకూరింది. ఈ పుష్కరాల కాలంలో కేవలం ప్రసాదాల విక్రయం, వివిధ సేవా టికెట్ల ద్వారా దేవస్థా నానికి రూ. 97,27,500/ (తొంభై ఏడు లక్షల ఇరవై ఏడు వేల ఐదు వందల రూపాయలు) ఆదాయం లభించినట్లు అధికారులు ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎస్. మహేష్, పర్యవేక్షణాధికారి యం. అనిల్ కుమార్లతో పాటు ఆలయ ధర్మకర్తలు గందేసిరి సత్యనారాయణ, సుంకర సీతయ్య, ప్రశాంత్ రెడ్డి, శ్రీధర్ రావు, కుంభం పద్మ శ్యామసుందర్ దేవుడా, కాటం సత్తయ్య, దుర్గయ్య పాల్గొన్నారు. వీరితో పాటు యూనియన్ బ్యాంక్ సిబ్బంది, దేవస్థాన ప్రధాన అర్చకులు, వేద పండితులు, ఆలయ సిబ్బంది, లలిత సేవా సమితి సభ్యులు, భక్తులు అత్యంత పారదర్శకంగా ఈ లెక్కింపు ప్రక్రియను పూర్తి చేశారు.



# ముగిసిన గడువు...

ముమ్మరమైన తనిఖీలు

బస్సుల ఫిట్ నెస్ పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

సామర్థ్య పరీక్షలు చేయించకపోతే బస్సుల సీజ్

మొబైల్ స్క్వాడ్‌లు ఏర్పాటు

తనిఖీలు వేగవంతం చేసిన అధికారులు

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ జూనియర్ కళాశాలలు వేసవి సెలవుల అనంతరం జూన్ 1న పున ప్రారంభమయ్యాయి. ప్రథమ సంవత్సరం అడ్మిషన్స్ జరుగుతుండగా ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభించారు. లెక్చరర్లు ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఒకవైపు ప్రభుత్వ, మరోవైపు ప్రైవేటు కళాశాల లెక్చరర్లు పోటీపడి ప్రచారాన్ని చేస్తున్నారు. అడ్మిషన్లు పెంచుకునేందుకు వివిధ కోణాల్లో ప్రయత్నాలు చేస్తున్నారు. జూన్ 15 పాఠశాలలు వేసవి సెలవుల అనంతరం పున ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ప్రైవేటు కళాశాలల, పాఠశాలల యాజమాన్యాలు బస్సులకు ఫిట్నెస్ పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది. సామర్థ్య పరీక్షలు నిర్వహించిన అనంతరమే బస్సులు రోడ్డు ఎక్కాలి. నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు వెనకాడేది లేదని మోటార్ వాహనాల అధికారులు స్పష్టం చేశారు. అవసరమైతే సామర్థ్యాలు నిర్వహించని బస్సులను సీజ్ చేస్తామని పేర్కొన్నారు. వాస్తవంగా బస్సులకు సామర్థ్య పరీక్షలను నిర్వహించే గడువు మే 15న ముగిసింది. జూన్ 1న జూనియర్ కళాశాలలు, 9న డిగ్రీ కళాశాలలు పున ప్రారంభమయ్యాయి. ఈనెల 15న పాఠశాలలు పున ప్రారంభమవుతాయి. అయినప్పటికీ జిల్లాలో కొందరు ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు బస్సులకు సామర్థ్య పరీక్షలు నిర్వహించకుండా నిర్లక్ష్యం చేశారు. దీంతో రవాణా శాఖ అధికారులు తనిఖీలను ముమ్మరం చేశారు. ప్రైవేటు విద్యాసంస్థల బస్సులను తనిఖీ చేస్తున్నారు. సామర్థ్య పరీక్షలను పరిశీలిస్తున్నారు. సామర్థ్య పరీక్షలు పూర్తయినట్లు ధ్రువీకరణ పత్రం ఉంటేనే బస్సులను రోడ్డు ఎక్కించేందుకు



అనుమతిస్తామని లేని పక్షంలో సీజ్ చేస్తామని రవాణా శాఖ అధికారులు స్పష్టం చేశారు. ఇప్పటివరకు రవాణా శాఖ అధికారుల నివేదిక ప్రకారం జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలకు చెందిన బస్సులు ఉండగా కొన్ని బస్సులకు మాత్రమే సామర్థ్య పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఇంకా ఒన్ని బస్సులకు సామర్థ్య పరీక్షలు పూర్తి కావాల్సి ఉంది. దీంతో అధికారులు తనిఖీలు వేగవంతం చేశారు. రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న క్రమంలో రవాణా శాఖ ఫిట్నెస్ విషయంలో సీరియస్ గా ఉంది. ఒకవైపు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ అలైవ్ కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తూ రోడ్డు భద్రత చర్యలను తీసుకోవాలని సూచిస్తున్నారు. ప్రమాదాలకు గురైతే కలిగే నష్టాలను కుటుంబాలకు వచ్చే ఇబ్బందులను తెలియపరుస్తూ రోడ్డు భద్రత నియమాలను సూచిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడపాలని ఆదేశిస్తున్నారు. హెల్మెట్లు కూడా అందజేస్తున్న సంగతి తెలిసిందే. ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించి అరైవ్, అలైవ్ కార్యక్రమ ఉద్దేశాన్ని గ్రామసభల్లో కూడా తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో రవాణా శాఖ ప్రైవేటు విద్యాసంస్థల బస్సుల ఫిట్నెస్ విషయంలో మరింత దృష్టి పెట్టింది. బస్సులపై మూడు వైపులా విద్యాసంస్థ పేరు, చిరునామా, నంబర్లు రాయాలని నిబంధనలో రవాణా శాఖ పేర్కొంది. బస్సులు నడిపే డ్రైవర్లు ఆరోగ్యంగా ఉండాలి, 60 సంవత్సరాల లోపు ఉండాలి. హెవీ వాహనంపై డ్రైవర్ కు 5 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి. బస్సులు పసుపు రంగులో ఉండాలి. ప్రథమ చికిత్స బాక్స్ తో పాటు అందులో అవసరమైన మందులు ఉంచాలి. డ్రైవర్ ఆరోగ్య పరిస్థితి, కంటి చూపుకు సంబంధించి పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. ప్రతి బస్సులో విద్యార్థితో పాటు ఒక సహాయకుడు తప్పనిసరిగా ఉండాలి. ఈ నిబంధనలన్నీ పాటించాలని రవాణా శాఖ ప్రైవేటు విద్యాసంస్థల బస్సుల యజమానులకు ఆదేశాలు జారీ చేసింది. ఇది ఇలా ఉండగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ నిమిత్తం రాష్ట్రవ్యాప్తంగా కొన్ని మొబైల్ స్క్వాడ్‌లు బృందాలను నియమించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు కూడా నమోదు చేస్తున్నారు. సామర్థ్య పరీక్షలు నిర్వహించకుండా, ఓవర్ లోడ్ తో వెళ్లే వాహనాలను నిరంతరం తనిఖీ చేసి కేసులు నమోదు చేసేందుకు సదరు స్క్వాడ్ బృందాలు తనిఖీలు చేస్తున్నాయి. బృందాల ఏర్పాటుతో సామర్థ్య పరీక్షలు నిర్వహించని ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు జాగ్రత్త పడుతున్నాయి. ఓవర్ లోడ్ తో వెళ్తున్న వాహనాలు యజమానులు సైతం అధికారుల సూచనలు పాటించక తప్పదం లేదు. లేనిపక్షంలో అందుకు వాహనాల యజమానులే బాధ్యత వహించాల్సి ఉంటుంది. విద్యార్థులు క్షేమంగా పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లి వచ్చే విధంగా ఉండాలని, బస్సుల ఫిట్నెస్ విషయంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని రవాణా శాఖ అధికారులు అంటున్నారు.



# నవాబుపేటలో ఘోర రోడ్డుప్రమాదం

**- ఘటనలో ఇద్దరు దుర్మరణం..**

**ముగ్గురికి తీవ్రగాయాలు**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లా లింగాలఘణపూరం మండలంలోని నవాబ్‌పేట గ్రామకేంద్రంలో శుక్రవారం తెల్లవారుజామున ఘోరరోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వరిలోడ్‌తో సూర్యాపేట వైపు వెళ్తున్నలారీ, జనగామ వైపు వస్తున్న స్విఫ్ట్ కారు ఎదురెదురుగా ఢీకొనడంతో



ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే దుర్మరణం చెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..... రాత్రి సుమారు 12.05 గంటలసమయంలో టీఎస్ 04 యుబి



9999 నంబరుగల లారీ ఏపీ36 ఎయు 8350నంబరుగల స్విఫ్ట్ కారు నవాబ్‌పేట గ్రామకేంద్రం వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కాజీపేటకు చెందిన మహ్మద్ ఇమ్రాన్ (ఖాజా కుమారుడు), కారు డ్రైవర్ మహ్మద్‌సుభాన్ సంఘటన స్థలంలోనే దుర్మరణం పాలుకాగా, ప్రమాదంలో హన్మకొండ జిల్లా





బొక్కలగడ్డకు చెందిన మహ్మద్ మసీద్, ఖమ్మంకు చెందిన మహ్మద్‌నూర్, హన్మకొండ జిల్లా బొక్కలగడ్డకు చెందిన సమీర్ తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను వెంటనే చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను



పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# ప్రమాదకరంగా మారిన ప్రధాన రహదారి

**- నిరసన వ్యక్తంచేసిన గ్రామస్తులు**

నర్మెట, జూన్ 12 ప్రభాతవార్త :

గ్రామంలోని ప్రధాన రహదారిపై నీరు నిలువడంతో ప్రమాదకరంగా మారింది. ఈ రహదారిని రెండు విడతలుగా సిసిరోడ్డు వేశారు. కొంతదూరం మొదటి విడతలో వేసిన రోడ్డుకన్నా రెండవసారి పొడిగించి వేసిన సీసీరోడ్డు చాలా ఎత్తుకావడంతో రోడ్డుపైనే నీరునిలిచి గుంతలుగా ఏర్పడింది. తన వ్యవసాయ భూమిలోకి నీరు వస్తుందనే కారణంతో దారికి ఒకవైపు రైతు మట్టికట్ట పోయడంతో రోడ్డుపై పడిన వర్షపునీరు నిలిచి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.



వాహనదారులు పలుమార్లు అదుపుతప్పి పడిపోయారని తండాలోకివెళ్లే వారికి పాఠశాలలు



ప్రారంభం కావస్తున్నందున విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని గ్రామస్తులు, తండావాసులు శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అధికారులు తక్షణం చర్యలు చేపట్టాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# జనాల మధ్యలో ఉన్న సెల్ టవర్ తొలగించి ప్రజల ఆరోగ్యం కాపాడాలి

నర్సంపేట, జూన్ 12, ప్రభాతవార్త

జనాల మధ్యలో ఉన్న సెల్ టవర్ తొలగించి ప్రజల ఆరోగ్యం కాపాడాలని కాలనీవాసులు అన్నారు. పాకాల రోడ్, తెలంగాణ కాలనీలోని పేరాల సమ్మారావు ఇల్లు (హౌస్ నెం.466/28 2ఏ) పైన ఏర్పాటు చేసిన ఎయిర్టెల్ టవర్‌కు సుమారు ఎనిమిది సంవత్సరాలు పూర్తయ్యాయి. ప్రస్తుతం ఉన్న టవర్‌ను 5బితో పాటు 6బి సాంకేతికతకు కూడా అప్‌గ్రేడ్ చేయడానికి చర్యలు చేపడుతున్నట్లు సమాచారం ఉండటంతో కాలనీవాసులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కాలనీవాసుల వివరాల ప్రకారం, ఈ టవర్ కారణంగా తమ ఆరోగ్యం, భద్రతపై ప్రతికూల ప్రభావం పడుతుందనే ఆందోళన నెలకొంది. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్య సమస్యలతో



బాధపడుతున్న వారికి ఇబ్బందులు కలుగుతాయనే భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. నివాస ప్రాంతంలో భారీ టవర్ ఉండటం వల్ల ప్రజలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. కాలనీవాసుల వివరాల ప్రకారం, టవర్ పరిసర ప్రాంతంలో నివసించిన ఒక వ్యక్తి క్యాన్సర్ వ్యాధితో మరణించగా, మరికొందరు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నట్లు తెలిసింది. ఈ పరిస్థితుల నేపథ్యంలో కాలనీవాసుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ప్రజల ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకొని టవర్‌ను వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. టవర్ తొలగింపుకు సంబంధించి నర్సంపేట ఆర్డిఓ, నర్సంపేట మున్సిపల్ కమీషనర్‌కి కాలనీవాసులు ఫిర్యాదు సమర్పించారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ శివరాత్రి స్వామి, సోల్తి రవికుమార్, సోల్తి సారయ్య, బైరి నాగరాజు, పైడయ్య, వాసు, శ్రీనివాస్, గండు రవి, కిరణ్, సాంబయ్య, పున్నం చందర్, తరుణ్, చింటు తదితరులు పాల్గొన్నారు. మొత్తం సుమారు 30 మంది కాలనీవాసులు ఈ కార్యక్రమంలో పాల్గొని టవర్ తొలగింపునకు తమ మద్దతు ప్రకటించారు.

## బాలాజీ టెక్నోస్కూల్‌లో ప్రధానోత్సవం

నర్సంపేట, జూన్ 12, ప్రభాతవార్త

బాలాజీ టెక్నోస్కూల్‌లో ఎన్‌సిసి సర్టిఫికెట్ ఏ ప్రధానోత్సవం నిర్వహించారు. శుక్రవాం నర్సంపేట మండలం లక్నేపల్లిలోని బాలాజీ టెక్నో స్కూల్లో 2024-25, 2025-26 విద్యా సంవత్సరంలో శిక్షణ పూర్తి చేసుకున్న 48 మంది ఎన్‌సిసి క్యాడెట్స్ అందరికీ ఎన్‌సిసి పదవ బెటాలియన్ ఆఫీసర్ హవల్దార్ కమలాకర్, రోహిత్‌లు, ఎన్‌సిసి సెకండ్ ఆఫీసర్ ఎం.డి రియాజుద్దీన్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. ఇందులో 45 మంది విద్యార్థులు ఎ గ్రేడు ముగ్గురు బి గ్రేడు పొందారు. బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఎన్‌సిసి అనేది భారత సాయుధ దళాల యొక్క యువ విభాగం. ఇది పాఠశాల, కళాశాల విద్యార్థులకు క్రమశిక్షణ, నాయకత్వం, దేశభక్తిని అలవర్చే స్వచ్ఛంద సంస్థ అని గుర్తు చేశారు. ఆర్మీ, నేవీ, ఎయిర్ వింగ్స్ తో కూడిన ఎన్‌సిసి ట్రై సర్వీసెస్ శిక్షణ ద్వారా విద్యార్థులను దేశ పౌరులుగా తీర్చిదిద్దుతుందని తెలిపారు.




## బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి



నర్మెట, జూన్ 12 ప్రభాతవార్త :

తల్లిదండ్రులు తమపిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని సర్పంచ్ చెవులకుమార్, హెచ్ఎం లింగయ్య తెలిపారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గండిరామవరంలోని ఉపాధిహామీ కూలీలవద్దకు వెళ్లిన వారు ప్రభుత్వ పాఠశాలలోని వసతులు, ప్రభుత్వం అందిస్తున్న అల్పాహారం, భోజనం, దుస్తులు, ఉచిత పాఠ్య పుస్తకాలతోపాటు నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్యా తదితర అంశాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వార్డుసభ్యుడు బోడికేవినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న తనఇద్దరు పిల్లలను ఈ విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ



నర్మెట, జూన్ 12 ప్రభాతవార్త :

ఉపాధిహామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ చెవులకుమార్ తెలిపారు. ఉపాధిహామీ పనులుచేస్తున్న కూలీలకు శుక్రవారం వార్డు సభ్యులతో కలిసి ఆయన ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నవీన్‌బాబు, వార్డుసభ్యులు బోడికే వినోద్‌కుమార్, ఉప్పలయ్య, శివ, యువత శేఖర్, నవీన్, రాజేష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సిద్దేశ్వరస్వామి దేవస్థానంలో రూ.5.10లక్షల వేలం ఆదాయం

**- మరో రెండు వేలం పాటలు వాయిదా**

బచ్చన్నపేట, జూన్ 12 ప్రభాతవార్త:



బచ్చన్నపేట మండలంలోని శ్రీ సిద్ధేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం వివిధ హక్కుల వేలంపాటలు నిర్వహించారు. ఈ వేలాల ద్వారా దేవస్థానానికి మొత్తం రూ.5లక్షల 10 వేల ఆదాయం సమకూరింది. కొబ్బరి చిప్పలు పోగుచేసుకునే హక్కును భువనగిరికి చెందిన కే.కరుణాకర్ (జోగయ్య కుమారుడు) రూ.1.95లక్షలకు దక్కించుకున్నారు. ఈ హక్కు గతఏడాదితో పోలిస్తే రూ.25వేల అధికధర పలికింది. అదేవిధంగా లడ్డు, పులిహోర విక్రయ హక్కును వీరన్నపేటకు చెందిన సిద్ధిరాం మఠం ఉమాపతి (సిద్దయ్య కుమారుడు) రూ.3.15లక్షలకు సొంతం చేసుకున్నారు. ఈహక్కు గత సంవత్సరం కంటే రూ.20వేల అధికంగా విక్రయమైంది. మరోరెండు హక్కుల వేలాలకు ఎవరూ హాజరు కాకపోవడంతో వాటిని వాయిదా వేసినట్లు దేవస్థాన అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి సి.వంశీ, ముఖ్యఅర్చకులు ఓం నమశ్శివాయ, ఇతర అర్చకులు, దేవాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ భూముల వేలపాటను అడ్డుకుంటాం

## బీజేపీ రాష్ట్ర నాయకులు రావు పద్మ రెడ్డి హెచ్చరిక

జూన్ 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



వరంగల్ కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ ( కుడా ) పరిధిలోని అత్యంత విలువైన ప్రభుత్వ భూములను, ప్లాట్లను వేలం వేయాలని చూస్తే బీజేపీ ఆధ్వర్యంలో తీవ్రంగా అడ్డుకుంటామని బీజేపీ రాష్ట్ర నాయకులు శ్రీమతి రావు పద్మ రెడ్డి ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఇటీవల ' కుడా' విడుదల చేసిన వేలం నోటిఫికేషన్ లో హనుమకొండ బాలసముద్రంలోని ప్రైమ్ కమర్షియల్ ప్లాట్లను వేలం వేసేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేయడంపై ఆమె తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రావు పద్మ రెడ్డి మాట్లాడుతూ... భవిష్యత్తులో ప్రజల అవసరాల కోసం, ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలలు, లేదా ఇతర ప్రజా ప్రయోజనార్థం ఉపయోగపడే భూములను మిగల్చకుండా, కేవలం ఇప్పటి అవసరాల కోసం ఇలా భూములను తెగనమ్మడం బాధ్యతా రాహిత్య అని అన్నారు. ప్రభుత్వం కేవలం ఆదాయమే పరమావధిగా భావించి ప్రజల ఆస్తులను అమ్మేయాలని చూస్తే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి ఆదాయం కావాలనుకుంటే ఇతర వనరులను, ప్రత్యామ్నాయ మార్గాలను వాడుకోవాలే తప్ప, వరంగల్ నగర నడిబొడ్డున ఉన్న విలువైన భూములను వేలం వేయడం సరికాదన్నారు. వెంటనే ఈ వేలం ప్రక్రియను నిలిపివేయాలని, లేనిపక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని శ్రీమతి రావు పద్మ రెడ్డి హెచ్చరించారు.

# పెంకు ఫ్యాక్టరీ యాజమాన్యాలు చర్చలకు రావాలి

## -ఐఎఫ్‌టియు రాష్ట్ర కమిటీ డిమాండ్

బయ్యారం, జూన్12, ప్రభాతవార్త:




పెంకు ఫ్యాక్టరీ యాజమాన్యం మొండి వైఖరిని నిరసిస్తూ పెంకు కార్మికులు వందలాది మంది బయ్యారం సంత రోడ్డు నుండి గాంధీ సెంటర్ మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు కార్మికులు భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధి నుండి వచ్చిన పెంకు కార్మికులను ఉద్దేశించి సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసి రాష్ట్ర కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ పెంకు కార్మికులకు సరైన వేతనాలు లేక పూట గడువక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెంకు కార్మికులకు న్యాయమైన వేతనాలు చెల్లించాలని ఇప్పటికైనా పెంకు యాజమాన్యాలు మొండి వైఖరి వీడి కార్మికులతో చర్చలు జరిపి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఎండలకు మగ్గుతూ 12గంటలు కష్టపడినా రూ.300 నుండి 350 మాత్రమే కూలీ ఉండడంతో పనికి తగిన వేతనం అందించాలని డిమాండ్ చేశారు. 11పెంకు ఫ్యాక్టరీలలో దాదాపు 40ఏళ్లుగా 128మంది కార్మికులు పనిచేస్తున్నారని, దీంతో పెరిగిన నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని సమ్మె నోటీసులు సైతం ఇచ్చారని స్పందించకపోవడంతో సమ్మెకు దిగారని తెలిపారు. అనంతరం స్థానిక తహశీల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. బైరాగుల శ్రీను, నాగేశ్వరరావు, వెంకన్న, పాషా, గణేష్, రవి, పొమ్మయ్య, కోటక్క, సాంబయ్య, ఆదినారాయణ, లక్ష్మణ్, శివ, కవిత, కాంతమ్మ, రామ్‌చందర్, మంగన్న తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కమ్యూనిటి హాల్ నిర్మించాలి

గార్ల, జూన్12, ప్రభాతవార్త:

మండలంలోని మద్దివంచ గ్రామంలో అంబేద్కర్ కమ్యూనిటి హాల్ నిర్మించాలని కోరుతూ గ్రామ యువకులు శుక్రవారం సర్పంచ్ ప్రమీల రమేష్, కార్యదర్శి నరేష్‌లకు వినతిపత్రం అందజేశారు. వినతి అంద జేసిన వారిలో వెంకటేష్, రాంబాబు, మహేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# స్నేహ బాలికా సంఘానికి సైకోమెట్రిక్ అంచనా కార్యక్రమం

ధర్మసాగర్, జూన్ 12 (ప్రభాతవార్త):

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవనూరు గ్రామంలో శుక్రవారం కమ్యూనిటీ కోఆర్డినేటర్ కం సైకాలజిస్ట్ గట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్నేహ బాలికా సంఘానికి సైకోమెట్రిక్ అంచనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, భావోద్వేగ మేధస్సు, నేర్చుకునే సామర్థ్యం, వృత్తి అభివృద్ధి సామర్థ్యం, నిర్ణయాలు తీసుకునే నైపుణ్యం, కమ్యూనికేషన్ నైపుణ్యాలను అంచనా వేసి వారి బలాలను గుర్తించి భవిష్యత్ లక్ష్యాల సాధనకు మార్గదర్శనం చేయవచ్చని గట్టు శ్రీనివాస్ తెలిపారు. అనంతరం స్నేహ బాలిక సంఘాల సమన్వయంతో గ్రామసభ నిర్వహించగా స్నేహ బాలికలు, వారి తల్లిదండ్రులు, సంఘ సభ్యులు, వివోఏలు, గ్రామస్థులు పాల్గొన్నారు. సమావేశంలో బాలికల విద్య, ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసం, బాల్య వివాహాల నివారణ, నాయకత్వ లక్షణాల పెంపుదల, బాలికల హక్కుల పరిరక్షణపై అవగాహన కల్పించారు. అలాగే స్నేహ బాలిక సంఘాల కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలపై చర్చించారు. హాజరైన తల్లిదండ్రులు, సంఘ సభ్యులు బాలికల సమగ్ర అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.



# జనగణన విధుల్లో పాల్గొన్న సిబ్బందికి రెమ్యూనరేషన్ ఇవ్వాలి

మహబూబాబాద్ టౌన్, జూన్12, ప్రభాతవార్త:



మొదటి దశ జనగణన విధులు పూర్తి చేసిన సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లకు వెంటనే రెమ్యూనరేషన్, డ్యూటీ సర్టిఫికెట్లు ఇవ్వాలని టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం తహశీల్దారు, మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జనగణన-2027కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు మండుటెండలో విధులు నిర్వహించి మొదటి దశ జనగణనను నిర్ణీత గడువులోగా విజయవంతంగా పూర్తి చేశారని అన్నారు. తక్షణమే వారికి రెమ్యూనరేషన్, డ్యూటీ సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణపురం బిక్షపతి, సారెడ్డి రామలింగారెడ్డి, ఉప్పలయ్య, రవి పాల్గొన్నారు.

# మల్లికార్జునస్వామి ఆలయ నిర్మాణానికి మాజీమంత్రి విరాళం

మరిపెడ, జూన్12, ప్రభాతవార్త:

మండలంలోని నీలికుర్తి గ్రామంలో ఉన్న ప్రవిత్ర ఆధ్యాత్మిక క్షేత్రమైన మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణ పనుల కోసం మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ రూ.25వేలు విరాళాన్ని అందజేశారు. ఆలయ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి అయి భక్తులకు సౌకర్యవంతంగా సేవలందించే ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తొట్టి శ్రీను, సత్యం, కొమురయ్య, మల్లయ్య పాల్గొన్నారు.



# బదిలీ ఉద్యోగులకు సన్మానం

భూపాలపల్లి, జూన్ 12, ప్రభాతవార్త



భూపాలపల్లి మండలం నుండి బదిలీపై వెళ్లిన మండల పంచాయతీ అధికారి నరుగుల నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు ఆలేటి దేవేందర్, సదానందం, అజ్మీర కవిత, టైపిస్ట్ కరుణశ్రీ, ఆఫీస్ సబార్డినేట్స్ రాజు, జైనుద్దీన్, రమాదేవిలకు మండల పరిషత్ కార్యాలయంలో వీడ్కోలు అభినందన సభ జరిగింది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి చేతుల మీదుగా శాలువా కప్పి సన్మానం చేశారు. బదిలీలు సహజమని సుదీర్ఘకాలంగా సేవలందించిన నాగరాజు, పంచాయితీ కార్యదర్శులు ఆఫీస్ అవార్డునేట్స్ ఇతర సిబ్బంది అభినందనీయులని వారి సేవలు చాలా మండలమునకు ఉపయోగపడ్డాయని భవిష్యత్తులో కూడా బదిలీపై వెళ్లిన స్థలంలో ప్రజలకు వారి సేవలను అందించాలని మంచి పేరు తీసుకురావాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరిటెండెంట్ రామక రవీందర్, అసిస్టెంట్ ఇంజనీర్ నిరంజన్, ఏపీవో సునీత, ఈసీ కిరణ్ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు వారిని శాలువా మెమెంటో తో ఘనంగా సత్కరించారు.

# ప్రమీల కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ సిరికొండ

గణపురం, జూన్ 12, ప్రభాత వార్త,



మండలంలోని మాధవరావుపల్లి కాలనీకి చెందిన పబ్బ ప్రమీల ఇటీవల మృతి చెందగా శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి వారి కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించారు. ప్రమీల పెద్దకర్మ సందర్భంగా హాజరై కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రమీల మృతి వారి కుటుంబానికి తీరని లోటు అని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బైరాగాని కుమారస్వామి గౌడ్ తదితరులు ఉన్నారు.

# కల్తీ విత్తనాలపై అధికారులు చర్యలు తీసుకోవాలి

మరిపెడ, జూన్12, ప్రభాతవార్త:

కల్తీ విత్తనాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక తహశీల్దారు శారదకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతున్న సందర్భంగా అన్నదాతలను ఆదుకోవాలని, సబ్సిడిపై రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు పూర్తి సబ్సిడి ద్వారా ప్రభుత్వం వెంటనే పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, జనార్దన్, హరినాయక్, పూల్‌సింగ్, రమేష్, లోకేష్, వెంకటేష్, కృష్ణయ్య, రాంబాబు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మూత పడబోతున్న సంక్షేమ హాస్టళ్లు

### -కనుమరుగు కాబోతున్న ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు
### -పాలకులకు పట్టింపు లేదా...!
### -తల్లిదండ్రులు ముగ్గు చూపిస్తేనే వసతి గృహాల మనుగడ..!



నల్లబెల్లి, జూన్ 12, ప్రభాతవార్త

ప్రభుత్వం అన్ని వసతులతో కూడిన కార్పొరేట్ స్థాయిలో పాఠశాలలను నెలకొల్పి వీటితో పాటు సంక్షేమ హాస్టల్ ఏర్పాటు చేసింది. గత కొన్ని సంవత్సరాలుగా ఓ పక్క ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు లేక వెలవెల పోతూ మూతపడుతున్న తరుణంలో మరోపక్క సంక్షేమ వసతి గృహాలు సైతం అదే తరహాలో మూతపడుతున్నాయి. గతంలో వందలాది మంది విద్యార్థులు సంక్షేమ వసతి గృహాల్లో ఉంటూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్యలను అభ్యసించి సమాజంలోని సుస్థిర స్థానాన్ని కల్పించుకొని కలిగితురాయిలా వెలిగిపోయారు. గత కొన్ని సంవత్సరాల కాలం నుండి గ్రామాలలోని ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలతోపాటు ప్రాథమికోన్నత పాఠశాలలు విద్యార్థులు లేక మూతపడటం విధితమే. ఈ నేపథ్యంలో నల్లబెల్లి మండల కేంద్రంలోని గత ఏడు సంవత్సరాల క్రితం ఎస్సీ సంక్షేమ వసతి గృహం మూతపడి క్రీడా ప్రాంగణంగా మారిపోయింది. ఈ ఏడాది విద్యా సంవత్సరంలో మండల కేంద్రంలో ఉన్నటువంటి బీసీ సంక్షేమ వసతి గృహం సైతం విద్యార్థులు లేక మూతపడడానికి సిద్ధమయింది. ఇలా చెప్పుకుంటూ పోతే ఓపక్క ప్రభుత్వ పాఠశాలలు మరోపక్క ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని పలువురు మేధావులు విద్యావంతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ తప్పిదం విద్యార్థుల తల్లిదండ్రులదా లేదా పాలకులదా అని వారు ప్రశ్నిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ ఓసీలలోని నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి అనుభవం అంకితభావం అర్హత గల ప్రభుత్వ ఉపాధ్యాయులచే కార్పొరేట్ స్థాయికి పై చేయిగా సౌకర్యాలు కల్పించి ప్రభుత్వ పాఠశాలలను నిర్వహిస్తున్నప్పటికీ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గుచూపడం శోచనీయమని పలువురు పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ వసతి గృహాలు సైతం విద్యార్థులు లేక వెలవెల పోతూ మూతపడుతున్నాయి. గతంలో మండల కేంద్రంలోని మూతపడిన ఎస్సీ సంక్షేమ వసతి గృహం మరోపక్క ఈ విద్యా సంవత్సరంలో బీసీ వసతి గృహం సైతం విద్యార్థులు లేక మూతపడడానికి సిద్ధమయింది. దీంతో రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబాలలో జీవనం కొనసాగిస్తున్న నిరుపేద విద్యార్థులకు సంక్షేమ వసతి గృహాలు అందుబాటులో లేకుండా పోతున్నాయని విద్యార్థి సంఘాల నాయకులు ఉద్యమ సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వం అందించే సంక్షేమ వసతి గృహాలను సద్వినియోగపరచుకొని విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని వారు కోరారు. విద్యను వసతి గృహాలను కొనుక్కోవడం రాబోయే తరాలకు మంచిది కాదని అందుకే విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించి ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించడం తోపాటు ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులు ఉండే విధంగా తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ చూపాలని వారు సూచించారు. ఇలా ప్రభుత్వ వసతి గృహాలు మూతపడడంపై పాలకులకు పట్టింపు లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ చూపుతే తప్ప మూతపడిన మూతపడబోయే సంక్షేమ వసతి గృహాలు మళ్లీ తెరుచుకుంటాయని పలువురు విశ్వసిస్తున్నారు. ఇప్పటికైనా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించడంతోపాటు ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు ప్రజా ప్రతినిధుల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకునే విధంగా సంక్షేమ వసతి గృహాల్లో ఉండే విధంగా చొరవ చూపి ప్రభుత్వ పాఠశాలలను సంక్షేమ వసతి గృహాలను కాపాడుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు ఉద్యమ సంఘాల నాయకులు విద్యావంతులు మేధావులు పేర్కొంటున్నారు.

## యూరియా పార్టీలేజర్ యాప్ ద్వారా కొనుగోలు చేయాలి

నల్లబెల్లి, జూన్ 12, ప్రభాతవార్త



అన్నదాతలు వ్యవసాయ సాగు కోసం ఉపయోగించే యూరియా, డిఏపితోపాటు ఇతర కాంప్లెక్స్ ఎరువులు ఫర్టిలైజర్ యాప్ ద్వారానే కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ అధికారి బన్నీ రజిత రైతులను కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారుల ఆదేశానుసారము ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ దుకాణాల యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫర్టిలైజర్ యజమానులకు పలు సూచనలు చేశారు. ప్రతి విక్రయంపై తప్పనిసరిగా రైతుకు రసీదు ఇవ్వడంతోపాటు స్టాక్ రిజిస్టర్ను పారదర్శకంగా నిర్వహించాలని ఆమె ఆదేశించారు. రైతులకు నానో యూరియా, నానో డిఏపి వాడాలని అవగాహన కల్పించాలన్నారు. ప్రతి రైతుకు వారికి ఉన్న వ్యవసాయ భూమినిబట్టి యూరియా బస్తాలు అందుబాటులో ఉంటాయని అదనంగా యూరియా బస్తాలు ఇవ్వబడవు అన్నారు. నకిలీ విత్తనాల విక్రయాలు జరిపిన ప్రోత్సహించిన ఆ షాపు యజమానులపై శాఖపరమైన చర్యలు తీసుకోవడంతోపాటు లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందన్నారు. యూరియా బస్తాలు బ్లాక్ మార్కెట్కు తరలించి అధిక ధరలకు విక్రయించినట్లు అయిన వారిపై సైతం కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు. అన్నదాతలు వ్యవసాయ శాఖ సూచనకు అనుగుణంగా సాగులో ఎరువులు వాడాలన్నారు. అనంతరం ఇటీవల బదిలీపై వెళ్లిన వ్యవసాయ విస్తరణ అధికారులను ఫర్టిలైజర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులతో పాటు ఫెర్టిలైజర్ షాప్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్స్ట్రక్టర్, ఆయా, దరఖాస్తుల ఆహ్వానం

నల్లబెల్లి, జూన్ 12, ప్రభాతవార్త

మండలంలోని ఎంపీపీ ఎస్ నల్లబెల్లి నంది గామ మూడు చెక్కలపల్లితోపాటు ఎంపియుపిఎస్ బోలోనపల్లిలలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇన్స్ట్రక్టర్ తో పాటు ఆయా పోస్టుల దరఖాస్తుల ఆహ్వానం నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాధికారి అనురాధ పేర్కొన్నారు. 2026-27 విద్య సంవత్సరంలో మండలంలోని నాలుగు పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతిలో నిర్వహించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఇన్స్ట్రక్టర్లుగా దరఖాస్తులు చేసుకునే వారికి కనీస విద్యా అర్హత ఇంటర్మీడియట్ లేదా సమానమైన డిప్లమా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్, నర్సరీ టీచర్ ఎడ్యుకేషన్ కోసం రెండు సంవత్సరాల కాల పరిమితి ఉండాలన్నారు. ఎర్లీ చైల్డ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం లేదా బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్ నర్సరీ పూర్తి చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆయా పోస్టులకు అప్లై చేసే వారికి కనీసం విద్యార్హత ఏడవ తరగతి పాసై ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు 18 సంవత్స రాల నుండి 44 సంవత్సరాల వరకు వయో పరిమితి ఉండాలని, ఎస్సీ ఎస్టీ, బిసితో పాటు ఈడబ్ల్యూ ఎస్ మహి ళల కు, ఐదు సంవ త్సరాలు ఎక్స్ సర్వీస్ వ్యక్తులకి మూ డు సంవత్సరాలు,



దివ్యాం గ మహిళలకు 10సంవత్సరాల వయసు సడ లింపు ఉంటుందన్నారు. ఈ తాత్కాలిక పోస్టుల్లో ఇన్స్ట్రక్టర్లకు నెలకు 8000 రూపాయల గౌరవ వేతనం, ఆయాలకు నెలకు 6000 రూపాయల గౌరవ వేతనం ప్రభుత్వం ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. అప్లై చేసుకునే పోస్టులకు సంబంధించిన సర్టిఫికెట్లు జిరాక్స్ కాపీలను జత చేసి ఇవ్వవలసిందిగా ఆమె తెలిపారు. ఈనెల 12వ తేదీ నుండి 19వ తేదీ వరకు దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## నల్లబెల్లి మండల సర్పంచ్ల ఫోరం ఎన్నిక



నల్లబెల్లి, జూన్ 12, ప్రభాతవార్త

నల్లబెల్లి మండల సర్పంచుల ఫోరం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఇస్తారు శేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా భూక్య భాస్కర్, వర్కింగ్ ప్రెసిడెంట్గా ఎరుకల స్వప్న నరేష్, కోశాధికారిగా మాలోతు రామ్ లాల్, ఉపాధ్యక్షులుగా ముష్కే పోశాలు, ప్రధాన కార్యదర్శిగా కడుదూరి అనిత శ్రీనివాసులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా ఏడాకుల సరోజన, సిద్ద సంతోష్, ఓరుగంటి మాధురి, ఎరుకల లలిత, అబ్బరబోయిన లిత, వాంకుడోత్ హేమలత, పొదిల్ల వసంతలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## నెక్కొండ ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షురాలిగా శ్రావణి



నెక్కొండ, జూన్ 12, ప్రభాతవార్త

నెక్కొండ ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షురాలిగా శ్రావణి నియమాకమయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బోట్ల కార్తీక్ ఆదేశాల మేరకు శుక్రవారం నెక్కొండ పట్టణ కేంద్రంలో వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నెక్కొండ పట్టణ ఉపసర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్ని నెక్కొండ మండల ఉపసర్పంచ్ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్గా ఏకగ్రీవంగా వరంగల్ జిల్లా ఉపసర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దండా నరేష్ ఎన్నిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా సింగం శ్రావణి ప్రశాంత్ మాట్లాడుతూ ఉపసర్పంచ్ల చెక్ పవర్ రద్దు అంశాన్ని వివిధ మధ్యమాల్లో వస్తున్న తరుణంలో ప్రభుత్వం దీనిపై ఖండించి ఉప సర్పంచ్ల ఆత్మ గౌరవన్ని కాపాడాలని, ఉపసర్పంచ్లకు 5000 వార్డు సభ్యులకు 3000 గౌరవ వేతనాన్ని ఇవ్వాలని ప్రభుత్వన్ని కోరారు. అలాగే నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి దృష్టికి ఉపసర్పంచ్ల సమస్యలను తీసుకెళ్తానని అన్నారు.

## భోజనం నాణ్యతలో రాజీ పడొద్దు



చెన్నారావుపేట, జూన్ 12, ప్రభాతవార్త

విద్యార్థులకు అందించే భోజనం విషయంలో నాణ్యత పై ఎక్కడ రాజీ పడొద్దని ఎంఈఓ మానుపాటి పాపమ్మ అన్నారు. చెన్నరావుపేట కాంప్లెక్స్ పరిధిలోని హైస్కూల్లు ప్రైమరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులుకు మధ్యాహ్న భోజన సిబ్బందికి శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయంయందు సమావేశంను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన భోజనంను అందించాలని అలాగే మెనూ ప్రకారం వడ్డించాలని తెలిపారు. అలాగే మధ్యాహ్న భోజనం వడ్డించే సిబ్బంది తప్పనిసరిగా తల పై అప్రాన్ ధరించాలని తెలిపారు. అలాగే మధ్యాహ్న భోజనం వడ్డించే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని తెలిపారు. వడ్డించే కూరలలో మొదటగా కూరగాయలను ఉప్పు నీటితో కడువాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిప్ప పరమేశ్వర్, హంస రామక్రిష్ణ, పరిపాటి సుధాకర్ రెడ్డి, రామ చారి, ఉపాధ్యాయులు ఉమాదేవి, శ్రీహరి అశోక్, కార్తీక్, కిరణ్ కుమార్, రాజేందర్ ఎంఆర్సి సిబ్బంది అశోక్, స్వప్న, యాదగిరి, సీఆర్పీలు సంపత్, స్వామి, బాలు, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ పై గిరిజనులు దాడి చేయలేదు

.తహాశిల్దార్ వేణుగోపాల్. ఆర్ ఐ పోడెం విష్ణు
.వామపక్ష పార్టీ ద్వంద నీతి పై నిప్పులు చెరిగిన ఆదివాసీలు..
.ఎంపీడీఓ కు ఫిర్యాదు చేసిన ఆదివాసీలు..
.గిరిజనులు గిరిజనేతరుల మధ్య చిచ్చుపెడుతున్న వామపక్ష పార్టీ నాయకులు..
.గిరిజనేతరుల పక్షపాతిగా మారిన సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్.
.ప్రశ్నించిన ఆదివాసీల పైన సర్పంచ్ కేసులు పెడతారా...?
.ఆదివాసీల పట్టా భూముల్లో ప్రభుత్వ భవనాలు ఎలా నిర్మిస్తారు ..?
.వలస గిరిజనేతరుల కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూమిని తీసుకోవాలని
. ఆదివాసీ సంఘాల డిమాండ్.





**వెంకటాపురం ప్రభాతవార్త, జూన్ 12:** దశాబ్దాలు గా ఏజెన్సీ లో ఆదివాసీల అండతో అధికారంలో ఉన్న లెఫ్ట్ పార్టీ ఇప్పుడు అదే ఆదివాసులపై విషం చీమ్ముతోంది. ఈ క్రమంలో పాలకుల, ప్రజాస్వామిక పార్టీల విధానాల కారణంగా ఐదో షెడ్యూల్ అస్థిత్వం ప్రమాదంలో పడిందని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహ్ మూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. పచ్చని పల్లెల్లో రాజకీయ చిచ్చు పెట్టి ఆదివాసీలను విచ్ఛిన్నం చేస్తున్న రాజకీయ పార్టీల ద్వంద వైఖరి పైన ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. షెడ్యూల్ చట్టాలు అయిన పెసా, 1/70 చట్టాలను ఉల్లంఘిస్తున్న ముర్రవాని గూడెం సర్పంచ్ ని ఆదివాసీలు ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెట్టినారని, శుక్రవారం ముర్రవాని గూడెం పంచాయతీ ఆదివాసీలు ఎంపీడీఓ బొగ్గ నారాయణకు వినతిపత్రం అందజేశారు. పెసా చట్టం ద్వారా స్థానిక సంస్థలకు సర్పంచు గా ఎన్నికై గిరిజనేతరుల పక్షాన పని చేస్తోందని ఆదివాసీలు ఆవేదన వ్యక్తం చేశారు. పెసా చట్టం ద్వారా షెడ్యూల్ గ్రామపంచాయతీల అభివృద్ధి జరగాలని చట్టాలు చెప్తున్నప్పటికి స్థానిక సర్పంచ్ పెసా గ్రామసభలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. ఆదివాసీల పట్టా భూముల్లో మహిళా సమాఖ్య భవనాన్ని నిర్మించాలని పట్టుబట్టడం సరికాదన్నారు. దీనికి అడ్డు చెప్పిన ఆదివాసీల పైన కొట్టినారు అని తప్పుడు కేసులు పెట్టినారని ఎంపీడీఓ ముందు ఆదివాసీలు తమగోడు వెళ్ళబుచ్చారు.

## ప్రశ్నించిన ప్రజలపై కేసులు పెట్టిన సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలి..

ప్రశ్నించిన ప్రజల పైన కేసులు పెట్టిన సర్పంచ్ పైన చర్యలు తీసుకోవాలనే డిమాండ్ పెరుగుతుంది. గిరిజనేతరులు ప్రేరేపించి సర్పంచ్ తో కేసులు పెట్టించడంతో పాటు 5వ షెడ్యూల్ చట్టాలను ఉల్లంఘించేలా చేస్తున్నారని తెలిపారు. వలస గిరిజనేతరులు సర్పంచ్‌ని తమ గుప్పిట్లో పెట్టుకొని అధికార దుర్వి నియోగానికి పాలపడుతున్నట్టు ఆదివాసీలు తెలిపారు. గిరిజనేతరుల కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోకుండా అడ్డుకుంటున్నట్టు ఆదివాసీలు తెలిపారు. ఓట్లు వేసి గెలిపించిన ఆదివాసీల మనోభావాలను దెబ్బతిసేలాగా వలస గిరిజనేతరులతో కలిసి గత రెండు రోజుల నుండి ధర్నాలు చేస్తున్న సర్పంచ్ ధ్వంద నీతి స్పష్టం అవుతున్నట్లు తెలిపారు.

## ఆదివాసీలపై విషం చిమ్ముతున్న వామపక్ష పార్టీలు..

గిరిజనేతరుల ప్రొద్భలంతో ఆదివాసీల పైన తప్పుడు ఆరోపణలు చేపిస్తూ వామపక్ష పార్టీ నాయకులు ఆదివాసీల పైన విషం చీమ్ముతున్నారని ఆదివాసీలు మండిపడ్డారు. దశాబ్దాలుగా ఏజెన్సీ లో ఆదివాసీల అండతో అధికారం ఉన్న వామపక్ష పార్టీ ఈరోజు తల్లిపాలు త్రాగి రొమ్ము గుద్దినట్టు వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. రెండు రోజులుగా సర్పంచ్ ని అడ్డుపెట్టుకొని ఆదివాసీల పైన ఆదివాసీ చట్టాల పైన తమ విద్వేశాన్ని వెళ్ళగకుతూ తమ అసలు రంగు బయట బడింది అన్నారు. ఏజెన్సీ లో తమ పార్టీని పెంచి పోషించిన ఆదివాసీలను వామపక్ష పార్టీ నాయకులు తమ సిద్ధాంతాన్ని పక్కన పెట్టి గిరిజనేతరుల పక్షాన నిలబడడం హేయమైన చర్య అన్నారు.. గిరిజనులకు గిరిజనేతరులకు మధ్య వైరుధ్యాలు ఉంటే ఇరువర్గాలను కూర్చోబెట్టి సమస్యను పరిష్కరించాల్సిన పార్టీ కేవలం గిరిజన సర్పంచుని అడ్డుపెట్టుకొని ఇరు వర్గాల మధ్య గొడవలను రెచ్చగొట్టడం దుర్మార్గమైన చర్య అని ఆదివాసీలు విమర్శించారు. ఈ విధమైన రెచ్చగొట్టే ధోరణిలో వ్యవ హారిస్తే చూస్తూ ఊరుకోబోమని ముర్రవాని గూడెం ఆదివాసీలు హెచ్చరించారు.

## గిరిజన సర్పంచ్‌పై దాడి ఖండిస్తూ ర్యాలీ.

**మొర్రవానిగూడెం గిరిజనేతరులు, సిపిఎం పార్టీ**

మొర్రవాని గూడెం సర్పంచ్ పై గిరిజనులు దాడి చేశారంటూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మొర్రవాని గూడెం గిరిజనేతరులు ర్యాలీ చేశారు. గిరిజన సర్పంచ్ పై దాడి చేసిన గిరిజనులపై కేసు నమోదు చేయాలని నినాదాలు చేశారు. అభివృద్ధిని అడ్డుకుంటున్నారని నినాదాలు చేశారు. సర్పంచ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారందరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో కు వివరించారు. ఈ ర్యాలీ లో ముర్రవానిగూడెం సర్పంచ్, సిపిఎం పార్టీ నాయకులు గ్యానం వాసు, కుమ్మరి శ్రీను, మొర్రవానిగూడెం గిరిజనేతర ప్రజలు ఉన్నారు..

## సర్పంచ్ పై గిరిజనులు దాడి చేయలేదన్న రెవిన్యూ శాఖ సిబ్బంది.

వెంకటాపురం మండల తహసీల్దార్ మెడ వేణుగోపాల్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ పోడెం విష్ణు లను ములుగు జిల్లా ప్రభాత వార్త ప్రతినిధి వివరణ కోరగా.. ముర్రవానిగూడెం సర్పంచ్ వినీత ఆ గ్రామ గిరిజనేతరులు కలిసి గిరిజనులు పట్టాలు కలిగిన అసైండు భూమి ని మాకు చూపించారు. గిరిజనులు మా పట్టా భూముల్లో ఎలా వివోఏ భవన నిర్మాణం చేస్తారు అని సర్పంచ్ ని అడిగినారు. గిరిజనేతరుల స్వాధీనం లో ఉన్న ఉన్న ప్రభుత్వ భూమిని తీసుకోమని గిరిజనులు సూచించారు. ఇదే విషయం లో సర్పంచ్ కు గిరిజనులకు మధ్య వాగ్వివాదం జరిగింది కానీ ఆ సమయం లో సర్పంచ్ పైన గిరిజనులు దాడి చేయలేదని స్పష్టంగా తెలిపారు ఈ ఘటన జరిగిన సందర్భంలో మండల సర్వేయర్ తో పాటు రెవిన్యూ ఇన్స్పెక్టర్ పోడెం విష్ణు ఉన్నట్టు తెలిపారు. సర్పంచ్ పైన ఎటువంటి దాడి జరగక పోయిన గిరిజనేతరులతో కుమ్మక్కయి వామపక్ష పార్టీ నాయకులు ఆదివాసీలను దోషులుగా చిత్రికరించడం పైన ముర్రవానిగూడెం ఆదివాసీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కుంజ మహేష్, అట్టం శివయ్య, ఇర్ప బాబు, ముర్రం రామలక్ష్మి, యాసం వెంకటరమణ, సున్నం కుమారి, జ్యోతి, సున్నం యేసు, సున్నం నగేష్ ముర్రవానిగూడెం, అబ్బాయిగూడెం గ్రామాల ఆదివాసీలు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి

**భువనగిరి రూరల్ జూన్ 12 ప్రభాతవార్త** సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఆరోగ్యశాఖ అధికారి మనోహర్ అన్నారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ ఆదేశాల మేరకు ఖిడ్రైడే ఫ్రైడే ఖి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని హనుమాన్ వాడలో ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తుండడంతో సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిల్వ నీరు లేకుండా, పిచ్చి మొక్కలను తొలగిస్తూ దోమల నివారణకు మున్సిపల్ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తుమ్మల నగేష్ యష్మిన్, యాగంటి వినోద్, పాశం అమర్ నాథ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ములుగు వార్త

## విద్యార్థుల భద్రతే ప్రథమం

**మంత్రి సీతక్క**

**హాస్టళ్లు, పాఠశాలల్లో మెగా శానిటేషన్.**

**డయాలసిస్ సెంటర్ ప్రారంభానికి ఏర్పాట్లు వేగవంతం చేయాలి**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,జూన్ 12:** ములుగు జిల్లా కేంద్రంలోని గడిగడ్డ ఎస్సీ బాలికల వసతి గృహంలో నిర్వహించిన మెగా శానిటేషన్ కార్య క్రమంలో మంత్రి సీతక్క శుక్రవారం పాల్గొన్నారు. పాఠశాలల పునః ప్రారంభానికి ముందే హాస్టళ్లు, తరగతి గదులు, వంటశాలలు, పరిసరాలను పూర్తిగా పరిశుభ్రంగా మార్చి విద్యార్థులకు సురక్షిత వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. సెలవుల సమయంలో మూసివున్న భవనాల్లో పాములు, తేళ్లు వంటి ప్రమాదకర జీవులు చేరే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తగా జిల్లావ్యాప్తంగా మెగా శానిటేషన్ కార్య క్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. పిల్లలు వచ్చిన తర్వాత ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవడం అత్యంత కీలకమన్నారు. అనం తరం జిల్లా కలెక్టర్ హేమంత్ సహదేవరావుతో కలిసి ములుగు ప్రభుత్వ ఆస్పత్రిలోని క్రిటికల్ కేర్ విభాగం, డయాలసిస్ యూనిట్, ఎమర్జెన్సీ వార్డులను పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న డయాలసిస్ సెంటర్ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.

## సబ్ స్టేషన్ మరమ్మతులు..

గోవిందరావుపేట పరిధి గ్రామాల్లో విద్యుత్ బంద్ గోవిందరావుపేట ప్రభాతవార్తెండో శనివారం నిర్వహణ పనుల్లో భాగంగా గోవిందరావుపేట సబ్ స్టేషన్‌లో మరమ్మతులు చేపట్టనుండడంతో , ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

## సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

**భువనగిరి రూరల్ జూన్ 12 ప్రభాతవార్త** డిజిటల్ బ్యాంకింగ్ సేవలను వినియోగించే సమయంలో ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, సైబర్ మోసాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు సూచించారు. ఆర్‌బీఐ, లీడ్ బ్యాంక్ అధికారులు సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని టైమ్స్ జూనియర్ కళాశాలలో"ఈబాట్" కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు డిజిటల్ చెల్లింపులు, యూపీఐ వినియోగం, సురక్షిత ఆన్‌లైన్ బ్యాంకింగ్ పద్ధతులపై అవగాహన కల్పించారు. సైబర్ మోసాలకు గురికాకుండా ఓటీపీలు, పాస్‌వర్డ్లు, పిన్ నంబర్లను ఇతరులతో పంచుకోరాదని, అనుమానాస్పద లింకులు, కాల్స్, సందేశాలకు స్పందించవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైనట్లయితే వెంటనే 1930 హెల్ప్‌లైన్కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీఐ అధికారులు అనుపమ శిండే, మనోజ్ కుమార్ గరిపల్లి, లీడ్ బ్యాంక్ అధికారి శ్రీనివాస్, ఎఫ్ఎల్‌సీ కౌన్సిలర్లు సాయి కుమార్, అనిల్, నరేష్, విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు గూడు కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

## మంత్రి సీతక్క

**మల్లంపల్లి, ప్రభాతవార్త:** ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన అండగా నిలుస్తుందని, పేదలకు గూడు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా గ్రామీణ పేద కుటుంబాల జీవితాల్లో కొత్త ఆశలకు నాంది పలుకుతున్నామని, గ్రామీణ నిరుపేద కుటుంబా లకు ప్రజా ప్రభుత్వం భరోసాగా నిలు స్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. శుక్రవారం మల్లంపల్లి మండలం లోని ముద్దునూరు తండ గ్రామం లో రూ.1 కోటి వ్యయంతో 30 ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత మంజూరు, శంకు స్థాపన కార్య క్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభి వృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవ రావుతో కలిసి హాజ రయ్యారు. ఈ సంద ర్భంగా మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా లకు భూమి పూజ నిర్వహించి, లబ్ధి దారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ముద్దునూరు తండ గ్రామంలో మొదటి విడతలో 6 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని, రెండో విడతలో పైలట్ ప్రాజెక్టు కింద 24 ఇండ్లను ఎంపిక చేసి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, సర్వే నిర్వ హించి అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. త్వరలోనే నూతన పెన్షన్ల పంపిణీ కూడా చేపడతామని తెలిపారు. స్థానిక అభివృద్ధి పనులు, గ్రామ సమస్యలను స్థానిక గ్రామ పంచాయతీ సర్పంచుల ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని సూచిం చారు. ప్రతి మహిళ తప్పనిసరిగా మహిళా సంఘాల్లో సభ్యురాలిగా చేరాలని, మహిళా సంఘాల ద్వారా మహిళలకు అనేక ఆర్థిక, సామాజిక ప్రయో జనాలు అందుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. మహిళలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని తెలిపారు. మహిళలు సంఘాల్లో చేరితే ఇంట్లోనే ఒక బ్యాంక్ ఉన్నట్టేనని వ్యాఖ్యానించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పిలుపునిచ్చిన మంత్రి, ప్రభుత్వం కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు, నాణ్యమైన విద్య, మెరుగైన ఫలితాలతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో వికాస్ మీనా, అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి., ఎం. సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, గ్రామాల సర్పంచులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తహసీల్దార్, ఎంపీడీఓ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ఏటూర్‌నాగారం వార్త

# అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్‌లో నందినికి రెండు స్వర్ణ పథకాలు

## కోచ్ కుమారస్వామి



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం జూన్ 12;** హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వ విద్యాలయం వేదికగా జూన్ 11, 12 తేదీలలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర పురుషుల, మహిళల అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో ములుగు జిల్లా సబ్ సెంటర్‌కు చెందిన క్రీడాకారిణి వై. నందిని విశిష్ట ప్రతిభ కనబరిచి మహిళల విభాగంలో డిస్కస్ త్రో మరియు షాట్‌పుట్ పోటీలలో పాల్గొన్న నందిని రెండు స్వర్ణ పతకాలు సాధించి ములుగు జిల్లా ప్రతిష్ఠను రాష్ట్ర స్థాయిలో చాటిందని కోచ్ పర్వతాల కుమారస్వామి అన్నారు .ఈ విజయానికి ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్, నాగేంద్ర, సతీష్ అందించిన శిక్షణ, మార్గదర్శకత్వం, ప్రోత్సాహం ఎంతో దోహదపడ్డాయని కోచ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారిణి నందిని ని కోచ్‌లు పి. కుమార స్వామి, కె. భావన మరియు క్రీడా ప్రముఖులు, జిల్లా క్రీడాభిమానులు అభినందించారు.

# లీకులకు బీజేపీయే కారణం

## : మతోన్మాదంపై విద్యార్థులు తిరగబడాలి

## శ్రీజన్ భట్టాచార్య




**గోవిందరావుపేట, ప్రభాతవార్త** దేశంలో వరుసగా జరుగుతున్న పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీలకు కేంద్రంలోని,బీజేపీ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఎస్.ఎఫ్.ఐ.జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీజన్ భట్టాచార్య ధ్వజమెత్తారు. మతోన్మాద శక్తులు విద్యా వ్యవస్థను కబళిస్తున్న,వేళ విద్యార్థి లోకం తిరగబడి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. పి ఎస్ ఆర్ గార్డెన్‌లో రాష్ట్ర అధ్యక్షులు రజినీకాంత్ అధ్యక్షతన జరిగిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు."బీజేపీ సర్కార్‌కు విద్యా వ్యవస్థపై పట్టు లేదు, పర్యవేక్షణ లేదు. అందుకే నీట్ నుంచి యూజీసీ వరకు ప్రతీ పరీక్షా లీకవుతోంది. లక్షలాది మంది విద్యార్థుల జీవితా లతో బీజేపీ చెలగాటమాడుతోంది" అని శ్రీజన్ మండిపడ్డారు. మతోన్మాద ఎజెండాతో రాజ్యాంగ విలువలను, లౌకిక స్ఫూర్తిని దెబ్బతీసే కుట్రలు జరుగుతున్నాయని, వీటిని తిప్పికొట్టాల్సిన బాధ్యత విద్యార్థులపైనే ఉందని స్పష్టం చేశారు. వెంటనే పారదర్శక పరీక్షా విధానం తీసుకురావాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడులను మూసేస్తూ పేదల చదువును కాలరాస్తోందని విరుచుకుపడ్డారు. "విద్యను కార్పొరేట్లకు అమ్మేసి ధనికుల సొత్తుగా మార్చే కుట్రను తిప్పికొట్టాలి. విద్య హక్కు కోసం వీధి పోరాటాలకు సిద్ధం కండి" అని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జాతీయ సహాయ కార్యదర్శి హాతిక్ హమ్మద్, జాతీయ కమిటీ సభ్యులు శంకర్, మమత, రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్, అశోక్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శులు రంజిత్ రెడ్డి, దీపికా, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ చెత్తతో కుళ్లిపోతున్న మండలం

## 18 పంచాయతీల్లో సర్పంచులు ఏం చేస్తున్నారు..?



**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలోని 18 గ్రామ పంచాయతీలు ప్లాస్టిక్ చెత్తతో నిండిపోయాయి. అడుగడుగునా ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు, గ్లాసులే. కాలువలు మూసుకుపోతున్నాయి, భూమి విషమవుతోంది, గాలి కలుషితమవుతోంది.!! అయినా అధికారులు కుంభకర్ణ నిద్ర వీడటం లేదు?.

### ప్లాస్టిక్ రక్కసితో వాతావరణం విలవిల"

ప్లాస్టిక్ కుళ్లదు, కరగదు. 400 ఏళ్లయినా భూమిలో అలాగే ఉండిపోతుంది. ప్లాస్టిక్ కాలిస్తే వచ్చే డయాక్సిన్, ఫ్యూరాన్ వాయువులు క్యాన్సర్‌కు కారణమవుతాయి. ప్లాస్టిక్ చెత్త వర్షపు నీటితో కలిసి భూగర్భ జలాలను విషతుల్యం చేస్తోంది. పశువులు, మూగజీవాలు ప్లాస్టిక్ తిని చనిపోతున్నాయి. ఇది ముమ్మాటికీ వాతావరణ కాలుష్యమే. మనం చేస్తున్న పాపానికి రేపటి తరం మూల్యం చెల్లించక తప్పదు.

### సర్పంచులదే కీలక బాధ్యత

మండలంలోని 18 గ్రామపంచాయతీల సర్పంచులు ఇకనైనా కళ్లు తెరవాలి. ప్లాస్టిక్ నియంత్రణ గ్రామస్థాయి నుంచే మొదలు కావాలి. ప్రతి పంచాయతీలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై పూర్తి నిషేధం విధించాలి. మండల పరిధిలో ఉన్న,ప్రతి షాపులో తనిఖీలు చేసి ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకోవాలి. ఆ గ్రామపంచాయతీల సర్పంచులు మొదటిసారిగా హెచ్చరికలు జారీ చేయాలి, వినని విడలా భారీ జరిమానాలు విధించాలి. తడి, పొడి చెత్తతో పాటు ప్లాస్టిక్‌ను వేరుగా సేకరించి రీసైక్లింగ్‌కు పంపాలి.ఇంటింటికీ తిరిగి బట్ట సంచులు, స్టీల్ గ్లాసుల వాడకంపై ప్రచారం చేయాలి.చట్టం మీ చేతిలో ఉంది. గ్రామ పంచాయతీ చట్టం ప్రకారం పరిశుభ్రత పాటించని వారిపై చర్యలు తీసుకునే అధికారం సర్పంచులకు ఉంది. అధికారం ఉండి కూడా చేతులు ముడుచుకు కూర్చుంటే చరిత్ర క్షమించదు.అధికారులు నిద్రమత్తు వీడాలి!! మండల అధికారులు ఏసీ గదులు వీడి గ్రామాల్లో పర్యటించాలి. పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులతో సమీక్షలు పెట్టి ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మార్చే బాధ్యత తీసుకోవాలి. ఉత్తర్వులు ఇచ్చి చేతులు దులుపుకుంటే సరిపోదు. క్షేత్రస్థాయిలో అమలయ్యేలా చూడాలి.ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టకపోతే ఈ 18 గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాలు చెత్తకుప్పలుగా మారడం ఖాయం. ఇప్పటికైనా మేల్కొనండి. లేకపోతే ప్రజాగ్రహం తప్పదు.

# ఉపసర్పంచ్‌ల ఫోరం కమిటీ ఎన్నిక

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ;;**

మండలంలోని ఉపసర్పంచ్‌ల సమావేశం ములుగు జిల్లా అధ్యక్షుడు అంకం సురేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశం లో మండల ఉపసర్పంచ్‌ల ఫోరం కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. మండల అధ్యక్షుడు గా అన్నబోయిన రాజు (వెంకటాపూర్) ఉపాధ్యక్షుడు గా మోరె లింగస్వామి (నల్లగుంట) ప్రధాన కార్యదర్శి గా పాడ్య రాజు (మల్లయ్యపల్లి)ప్రచార కార్యదర్శి జొన్నల రమ్య రమేష్ (లక్ష్మీపురం) అధికార ప్రతినిధి తవిటి లావణ్య కుమారస్వామి(రాజేశ్వర్‌రావు పల్లి) కార్యవర్గ సభ్యులుగా జంబుల రాజమణి (బూర్గుపేట) పులి నర్సయ్య (ఎల్లారెడ్డిపల్లి) కొండం తిరుపతి (లక్ష్మీందేవిపేట) గా ఎన్నికయ్యారు. ఎన్నికల కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు చింతం ప్రకాష్ రావు, జిల్లా అధికార ప్రతినిధి గోవిందు రాజ్ కుమార్‌తో పాటు మండలంలోని వివిధ గ్రామాల ఉపసర్పంచ్‌లు పాల్గొన్నారు. ఉపసర్పంచ్‌ల హక్కులు, సమస్యల పరిష్కారం మరియు గ్రామాభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. నూతన కమిటీ గ్రామ ప్రజల సంక్షేమం మరియు స్థానిక సంస్థల బలోపేతానికి కృషి చేస్తుందని సభ్యులు తెలిపారు.



# విద్యుత్ ఘతానికి నాలుగు పాడి గేదెలు మృతి



**వెంకటాపురం, ప్రభాతవార్త** విద్యుత్ వైర్లు తెగిపడటంతో షాక్ కు గురై నాలుగు పాడి గేదెలు మృతి చెందాయి. వెంకటాపురం మండలంలో ని పాత్రపురం గ్రామానికి చెందిన కారం చిన్ని, వెంగలరావు పేట గ్రామానికి చెందిన,సాధనపల్లి బతుకమ్మ, సాధనపల్లి చిట్టి బాబు,టేకులబోరు గ్రామానికి చెందిన పోరిశెట్టి చంటి, అనే రైతుల గేదెలు ఉదయం మేతకు వెళ్లిన క్రమంలో మార్గం మధ్యలో విద్యుత్ వైర్లు తెగి గేదెలపై పడటంతో షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందాయని గ్రామస్తులు తెలిపారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వెదురు బొంగులకు నిప్పు పెట్టడం వలన పక్కనే ఉన్న విద్యుత్ తీగలు నిప్పు మంటలకు కరిగి పోయి తెగి పోవటం జరిగిందని తెలిపారు. తెగి నేలపై ఉన్న విద్యుత్ తీగలను ఎవరు గమనించక పోవడం వలన ఈ సంఘటన చోటు చేసుకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు . మృతి చెందిన పాడి గేదెలు ఒక్కొక్కటి, ఒక్కొక్క రైతుకు సుమారు 50 వేల రూ. నష్టం జరిగిందని కన్నీటి పర్యంతం మోతున్నారు. నష్ట పోయిన రైతులకు ఉన్నతాధికారులు, ప్రభుత్వం చొరవ తీసుకోని తమకు న్యాయం చేయాలని పాడి గేదెల రైతులు అధికారులను కోరుతున్నారు.

### పార్టీలకు అతీతంగా ప్రతీ గ్రామాన్ని

# ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి

**ఆత్మకూరు ప్రభాతవార్త జూన్ 12**



మండలంలోని పలు గ్రామాలకు సంబంధించిన సిసి రోడ్, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు అన్నారు.ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణ యందు ఆత్మకూర్, గుడేప్పాడ్, అక్కంపేట, కటాక్షపూర్,కొత్త గట్టు, మల్కపేట, అగ్రం పహాడ్, నీరుకుల్లా, పెంచికలపేట, చౌలపల్లి, లింగమడుగు పల్లి, నాగయ్య పల్లి గ్రామాలకు చెందిన సీసీ రోడ్డు, సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు.అలాగే పెద్దాపురం గ్రామానికి మంజూరైన తెలంగాణ పబ్లిక్ స్కూల్ కి కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నాం అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పిస్తూనే, మరోవైపు ఆర్టీసీ సంస్థకు సైతం మంచి ఆర్థిక బలాన్ని చేకూరుస్తోంది అని అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలకుల చేతుల్లో గ్రామాల్లో అభివృద్ధి నిరాదరణకు, నిరక్ష్యాన్లికి గురైన గ్రామాలు నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్య క్రమాలు తీసుకురావడంతో పాటు ,గ్రామాలలో మౌలిక వసతులను అభివృద్ధి పరచడం కోసం,అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలందరి సహకారంతో నియోజక వర్గంలోని గ్రామాలు మరింత అభివృద్ధి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామ న్నారు .గ్రామాల్లోని సి సి రోడ్లు,సైడ్ డ్రైనేజ్ పనులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అలాగే కోతుల బెడద నివారణకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇటీవల పెద్దాపూర్ గ్రామానికి మంజూరైన తెలంగాణ పబ్లిక్ స్కూల్ కి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి చర్యలు శంకుస్థాపన చేశారు.పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ స్కూల్ (గిశిశీ) పేరిట ప్రత్యేక మోడల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తోంది అన్నారు.గురుకుల పాఠశాల విద్యార్థులకు డైట్ చార్జెస్ పెంచామన్నారు.

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలియజేసిన జంగా.రాఘవరెడ్డి

**కాజిపేట్ మండల్ జూన్12(ప్రభాతవార్త)**



వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఇటీవల బాధ్య తలు స్వీకరించిన, పులి. ప్రియాంక, అనిల్ మర్యాదపూర్వకంగా తెలంగాణ ఆయిల్ ఫెడ్‌చైర్మన్,జంగా.రాఘవరెడ్డి ని కలిశారు.ఈ సందర్భంగా వారికిశుభాకాంక్షలు,తెలియజేసి,ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గానియమితులైనందుకు జంగా.రాఘవరెడ్డి అభినందనలు తెలియజేశారు.రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తూ,మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా వారికిసూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్‌నాయకులు,తౌరెడ్డి.జగదీశ్ రెడ్డి పాల్గొన్నారు.

### ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదానానికి ముందుకు రావాలి

**జూన్ 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



జూన్ 14న నిర్వహించే ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో రక్తదాన శిబిరాల్లో పాల్గొని రక్తదానం చేయాలని సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.రక్తదానం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగుల ప్రాణాలను కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావచ్చని ఆయన పేర్కొన్నారు. రక్తానికి ప్రత్యామ్నాయం లేదని, స్వచ్ఛంద రక్తదానం మాత్రమే అవసరమైన వారికి సకాలంలో ప్రాణాధారంగా నిలుస్తుందని తెలిపారు. హనుమకొండలోని ఇండియన్ రెడ్ క్రాస్ లో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నారని, అలాగే వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో కూడా స్వచ్ఛందంగా రక్తదానం చేసే అవకాశం ఉందని చెప్పారు. ఆరోగ్యంగా ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటాలని నిమ్మల శ్రీనివాస్ కోరారు. “మీరు చేసే ఒక్క రక్తదానం మూడు ప్రాణాలను కాపాడగలదు“ అని ఆయన పేర్కొన్నారు. ఆసక్తి గల దాతలు వివరాల కోసం 9949709866 సంప్రదించవచ్చు అని అన్నారు.

### ఎర్రబెల్లి గ్రామంలో ‘మహిళా సమైక్య భవన’ శంకుస్థాపన

**భీమదేవరపల్లి: జూన్ 12 (ప్రభాత వార్త)**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎర్రబెల్లి గ్రామంలో నూతనంగా మహిళా సమైక్య భవన నిర్మాణానికి వీవో బిల్డింగ్ శుక్రవారం ముగ్గు పోసి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో మంత్రి ఇచ్చిన మాట ప్రకారం ఈ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి,అక్క చెల్లెమ్మల ఎన్నో రోజుల కోరికను నెరవేర్చడం పట్ల గ్రామ మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సర్పంచ్ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలోని మహిళా సంఘాల బలోపేతానికి,వారి సమావేశాల నిర్వహణకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళల సంక్షేమం కోసం నిధులు మంజూరు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఈ సందర్భంగా గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, పి ఆర్ ఏ ఈ ,ఏపీఎం అనిత,సీసీ రమాదేవి,సీసీ నాగమణి,వీఓ అధ్యక్షురాలు దస్తరి అనూష, దూలం వనిత తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలిసర్పంచ్ జగన్ మోహన్ రెడ్డి

**ధర్మసాగర్,జూన్ 12 (ప్రభాతవార్త):**

ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని జానకిపురం గ్రామ సర్పంచ్ జగన్ మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం గ్రామంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామస్థులకు ప్రభుత్వ విద్య ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అనుభవజ్ఞులైన, ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధన అందిస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు,ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలని సూచించారు.అనంతరం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి కూలీలతో మాట్లాడి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రావణ్ కుమార్,కార్యదర్శి రమేష్ బాబు, ప్రధానోపాధ్యాయుడు తమ్మిరెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ బిక్షపతి,ఆశా వర్కర్ అనిత,అంగన్‌వాడీ కార్యకర్తలు రజిత సునీత,మహిళా సంఘం సభ్యురాలు శైలజ తదితరులు పాల్గొన్నారు.




### ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల ఉపవాస దీక్షకు టిఎంయు మద్దతు

### టి ఎం యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వద్ధామ రెడ్డి

**జూన్ 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యల ను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వద్ధామ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగ మిత్రులు వారికి రావలసిన 2017, 2021 ఏరియర్స్ ఇతర ఆర్థిక బకాయిల చెల్లింపుకొరకై తేదీ 18. 6 .2026 రోజున బస్సు భవన్ వద్ద జరప తలపెట్టిన ఉపవాస దీక్షకు ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ సంఘీభావాన్ని పూర్తి మద్దతును తెలియజేస్తుంది అని అన్నారు. మేనేజ్మెంట్ వద్ద ఇచ్చిన డిమాండ్లలో ఉన్నటువంటి ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల బకాయిల చెల్లింపు సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని అన్నారు. ఇట్టి కార్యక్రమానికి పూర్తి మద్దతును తెలియజేస్తూ రాష్ట్రవ్యాప్తంగా సర్వీస్ లో ఉన్న కార్మికులందరూ కూడా సంఘీభావాన్ని తెలపాలని కోరారు.

### ప్రభుత్వ విద్యాసంస్థలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

### ఏఐ ఎస్ బి రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్


**జూన్ 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**




ఈ నెల 15 వ తేదీన నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న తరుణంలో ప్రభుత్వ విద్యా సంస్థలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ నూతన విద్యా సంవత్సరం ఈనెల 15వ తేదీన నుండి విద్యాసంస్థలు పున ప్రారంభం అవుతున్న సందర్భంలో ప్రభుత్వ పాఠశాలలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని ప్రధానంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, డ్రెస్ ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అందలేదు , రాష్టంలో అనేక పాఠశాలల్లో సరిఅయిన మౌలిక వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా పాఠశాలలో సరియైన గదులు, మరుగుదొడ్లు లేక ప్రభుత్వ పాఠశాలలో విద్యాను అభ్యసించే విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశార. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో సరియైన వసతులు కల్పించి ప్రభుత్వ సంస్థలలో విద్య నభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే విధంగా చొరవ తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్, శ్రవణ్ , మిస్బా, రాజు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,పులి.ప్రియాంక,అనిల్ కు శుభాకాంక్షలు తెలియజేసిన సందెల. విజయ్ కుమార్

**కాజిపేట్ మండల్ జూన్12(ప్రభాతవార్త)**



వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పులి. ప్రియాంక,అనిల్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన 47వ డివిజన్ కాంటెస్ట్, కార్పొరేటర్,సందెల.విజయ్ కుమార్‌వారితోపాటు, మాస్,ప్రశాంత్,చింటూ,శివ,పాల్గొన్నారు.

# ఏఐయుఈసీ సదస్సుకు కేయు ఉద్యోగ సంఘాలహాజరు

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 11 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్జీవో అసోసియేషన్ కార్యవర్గం అధ్యక్షులు బూర నవీన్‌కుమార్, ప్రధాన కార్యదర్శి వల్లలా తిరుపతి ఆల్ ఇండియా యూనివర్సిటీ ఎంప్లాయిస్ కాన్ఫడరేషన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం అనంతపురం ఈనెల 11, 12 తేదీలలో జరిగిన జాతీయ సదస్సులో హాజరై వివిధ సమస్యలపై చర్చించారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాల బలోపేతం, ఉద్యోగులహక్కుల పరిరక్షణపై జాతీయ సదస్సు ప్రభుత్వ విశ్వవిద్యాలయాల బలోపేతం, భోదనేతర ఉద్యోగుల హక్కుల పరిరక్షణ అంశాలపై నిర్వహించిన జాతీయ సదస్సులో దేశంలోని పలురాష్ట్రాలకు చెందిన విశ్వవిద్యాలయ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొని విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఏఐయూఈసీకే ప్రధాన కార్యదర్శి



వల్లాల తిరుపతి మాట్లాడుతూ భారత ఉన్నత విద్యావ్యవస్థలో ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, నిధుల కొరత, అధ్యాపకులుభోదనేతర ఉద్యోగుల ఖాళీలు, కాంట్రాక్టు విధానం, మౌళిక సదుపాయాల లోపంవంటి సమస్యలు వాటి అభివృద్ధికి ఆటంకంగా మారుతున్నాయన్నారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు తగిననిధులు కేటాయించడం, ఖాళీపోస్టులను తక్షణమే భర్తీచేయడం, కాంట్రాక్టు ఉద్యోగుల సంక్షేమాన్ని మెరుగుపరచడం, డిజిటల్ పరిశోధనా మౌళిక సదుపాయాలను బలోపేతం చేయడం, సంస్థాగత స్వయంప్రతిపత్తిని పెంపొందించడం అవసరమని సూచించారు. అలాగే భోదనేతర ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, సముచిత వేతనాలు, పదోన్నతి అవకాశాలు, సామాజిక భద్రతా ప్రయోజనాలు కల్పించాలని కోరారు. ఉన్నత విద్యాభివృద్ధికోసం సమగ్ర జాతీయ విధానాన్ని రూపొందించాలని, విశ్వవిద్యాలయాల పాలనలో ఉద్యోగుల భాగస్వామ్యాన్ని పెంచాలని, పరిశోధన ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందించాలని సదస్సు తీర్మానించింది. సదస్సుకు అధ్యక్షత వహించిన ఏఐయూఈసీకే హానరరీ సెక్రటరీ జనరల్ అజన్ ఘోష్, నిర్వాహక విశ్వవిద్యాలయ ప్రతినిధులు తిమ్మప్ప, యూనుస్, ఎత్తిరాజుల సతీష్‌బాబు, తాటి దామోదర్, కృష్ణవేణి, గుమ్మయ్య, అంకుష్, మొగిలి, తిరుమల్ సింగ్, వలీపాషా, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ వార్త

## మామునూరును మండల కేంద్రంగా ప్రకటించాలి

### సిద్ధం నరేష్ పటేల్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

**వరంగల్ సిటి జూన్12 ప్రభాతవార్త**



ప్రభుత్వ సంస్థల కోసం వందలాది ఎకరాల భూములను త్యాగం చేసిన మామునూరును తక్షణమే మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిద్ధం నరేష్ పటేల్ డిమాండ్ చేశారు. మామునూరు లో గత 7రోజులుగా సాగుతున్న రిలే నిరాహారదీక్షల శిబిరానికి చేరుకొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిద్ధం నరేష్ పటేల్ మాట్లాడుతూ మామునూరు గ్రామ రైతులు తమ ప్రాణసమానమైన 1900 ఎకరాల సాగుభూములను ఎయిర్‌పోర్ట్, పోలీస్ క్యాంప్, డైరీ ఫారం, డీఎస్పీ కార్యాలయం, వెటర్నరీ కళాశాల వంటి ప్రభుత్వ సంస్థల కోసం ధారపోశారని గుర్తుచేశారు. ఇన్ని సంస్థలకు స్థలమిచ్చి, సర్వస్వం కోల్పోయిన మామునూరు ప్రజలు, రైతులు అన్ని రకాలుగా నష్టపోయి అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఊరి అస్తిత్వాన్ని కాపాడాలన్నా, ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా మామునూరును మండల కేంద్రంగా చేయడం ముమ్మాటికీ న్యాయబద్ధమని స్పష్టం చేశారు. తన వంతుగా రాష్ట్ర బిజెపి నాయకుల ద్వారా కేంద్ర మంత్రుల దృష్టి కి తీసుకు పోతానని తెలిపారు.

## కేయు భౌతికశాస్త్ర విభాగ నూతన అధిపతిగా డాక్టర్ జి.పద్మజ

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 11 ప్రభాతవార్త :**



కాకతీయ విశ్వవిద్యాలయం భౌతికశాస్త్ర విభాగ నూతన అధిపతిగా డాక్టర్ జి.పద్మజను రెండేళ్ల కాలానికి నియమిస్తూ వైస్‌ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారీచేశారు. ఆమె ప్రస్తుత విభాగాధిపతి డాక్టర్ మంజుల నుంచి బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం ఆమె అదనపు పరీక్షల నియంత్రణ అధికారిగా సేవలందిస్తున్నారు. గతంలో భౌతికశాస్త్ర విభాగ పాఠ్యప్రణాళిక అధ్యక్షురాలిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. డాక్టర్ పద్మజ నియామకాన్ని విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

## అంతర్జాతీయ పారా ఛాంపియన్ షిప్‌లో కాంస్య సాధించిన కృష్ణవేణి

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 11 ప్రభాతవార్త :**



మలేషియాలోని కౌలాలంపూర్‌లో ఈనెల 2నుంచి5 తేదీల్లో జరిగిన 2వ ఆసియా పారా ఛాంపియన్‌షిప్‌లో భారతజట్టు తరఫున పాల్గొన్న తెలంగాణ క్రీడాకారిణి మాచర్ల కృష్ణవేణి కాంస్యపతకం సాధించినందుకు కాకతీయ విశ్వవిద్యాలయ అధికారులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం, స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ప్రొఫెసర్ వై.వెంకయ్య, దివ్యాంగుల సెల్ డైరెక్టర్ డా.ఎ.రాజు మాట్లాడుతూ కృష్ణవేణి సాధించిన విజయం తెలంగాణ రాష్ట్రానికి, కాకతీయ విశ్వవిద్యాలయానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఆమె భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, క్రీడా విభాగం ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్ హెచ్ ఓ రాజేష్ జన్మదిన వేడుకలు

**ఖిలా వరంగల్ జూన్12 ప్రభాతవార్త**



ఉర్సు కరీమాబాద్ మున్సిపల్ వార్డు కార్యాలయంలో మున్సిపల్ ఆరోగ్యాధికారి ఎమ్ హెచ్ ఓ ఎం రాజేష్ జన్మదిన వేడుకలు 40 డివిజన్ జవాన్ సింగారపు కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్మికులందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి జవాన్ కృష్ణ, వర్గాల ఆదాం, మెరుగు రమేష్ లో ఆద్వర్యం లో శాలువాలతో సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కార్మికులకు స్వయంగా భోజనాలను వడ్డించారు. కార్మికుల తో కలిసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్సి సెంటర్ సుమలత కార్మికులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ భవనాన్ని పరిశీలించిన పంచాయతీరాజ్ అధికారులు

### -సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్

**బయ్యారం, జూన్12, ప్రభాతవార్త:**

బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీ పరిధిలో శిధిలావస్థకు చేరుకున్న గ్రంథాలయ భవనాన్ని అభివృద్ధి చేసి గ్రామ యువతకు, విద్యార్థులకు ఉపయోగపడేలా మౌలిక వసతులు కల్పించాలని సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డిని కోరగా స్పందించిన శ్రీకాంత్ రెడ్డి సంబందిత పంచాయతీ అధికారులను పంపగా శుక్రవారం వారు భవనాన్ని పరిశీలించారు. భవన మరామత్తులు, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, పాఠకులకు అనుకూల వాతావరణం ఏర్పాటుకు చేపట్టాల్సిన పనులను పరిశీలించి త్వరితగతిన అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గట్టు శ్రీనివాస్, మోహన్‌రావు, కార్యదర్శి రఘువీర్, చేతన్‌సాయి, ప్రవీణ్, పాషా, సాయి తదితరులు పాల్గొన్నారు.



## బదిలీ పై వెళ్తున్న మండల పశు వైద్యాధికారి రాజేందర్

### సన్మానించి వీడ్కోలు పలికిన గోపాలమిత్రులు

**వర్ధన్నపేట/జూన్ 12 ప్రభాత వార్త**




వర్ధన్నపేట మండల ప్రాథమిక పశువైద్య కేంద్రం దమ్మన్నపేట పశు వైద్యులు గా పనిచేసీ ప్రాథమిక పశు వైద్య కేంద్రం భూపతి పేట, గూడూరు మండలం మహబూబాబాద్ జిల్లా కు బదిలీ అయ్యారు. 8 సంవత్సరాలుగా మండలంలోని పాడి రైతులందరికీ సేవలందించి మండలం లోని మూగజీవాలకు ఎనలేని సేవలు అందించారు అని పశు పెంపకదారులలు కొనియాడారు. ఈ సందర్భంగా డా రాజేందర్ మాట్లాడుతూ నాకు ఇన్ని సంవత్సరాలు సహాయసహకారాలు అందజేసిన పశు వైద్య సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పాల్గొన్న రైతులు , సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఏడి వెంకటేశ్వర్లు ,మండల పశువైద్యాధికారి కిరణ్, జె వి ఓ శ్రీనివాస్, ఎల్ ఎస్ ఎ విజేందర్, ఐలయ్య, భాగ్యలక్ష్మి ౖ , ధనలక్ష్మి ౖ, వి ఏ సాయిరాం, ఓఎస్ స్వప్న, శోభన్ బాబు గోపాలమిత్ర రజిత గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దూరవిద్య పరీక్షలు వాయిదా

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 11 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్సిటీ దూరవిద్య కేంద్రంలో ఈనెల 15నుండి జరగనున్న పీజీ మొదటి సంవత్సరం, రెండవ సెమిస్టర్ పరీక్షలను ఈనెల 23కు వాయిదా వేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్ తెలిపారు. పరీక్షల సమయము పరీక్ష కేంద్రాలలో ఎలాంటి మార్పులేదని వారు తెలిపారు.

# జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిగా డా.వస్కుల శ్రీనివాస్

**జనగామ టౌన్, జూన్ 12 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని జనగామ జిల్లా జాతీయ సేవాపథకం (ఎన్ఎస్ఎస్) జిల్లా ప్రోగ్రాం అధికారిగా డాక్టర్ వస్కుల శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు కాకతీయ విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొ. ఈసం నారాయణ ఉత్తర్వులు జారీచేస్తూ, నియామక పత్రాన్ని అందజేశారు. డాక్టర్ వస్కుల శ్రీనివాస్ ప్రస్తుతం జనగామ ధర్మకంచలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కామర్స్ జూనియర్ లెక్చరర్‌గా, తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 రాష్ట్ర అధ్యక్షులుగా అలాగే కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. వారిసేవలను గుర్తించి



విశ్వవిద్యాలయం ఈ నూతన బాధ్యతలను అప్పగించింది.

**- కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ శ్రీనివాస్..:**

జనగామ జిల్లా పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలను సకాలంలో నిర్వహించడానికి, ప్రత్యేక శిబిరాల పర్యవేక్షణకు సామాజిక సేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లడానికి ఈ అవకాశం కల్పించినందుకు కాకతీయ విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ కు డాక్టర్ శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా ప్రోగ్రాం అధికారిగా నియమితులైన డాక్టర్ వస్కుల శ్రీనివాస్‌ను వివిధ కళాశాలల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ సంఘ నాయకులు, కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి, ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ప్రోగ్రామ్ ఆఫీసర్ మరిపల్ల రవిప్రసాద్, సహచర అధ్యాపకులు కలిసి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు.

# అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన రైతువేదిక

**బచ్చన్నపేట, జూన్ 12 ప్రభాతవార్త :**

రైతుల సమావేశాలు, వ్యవసాయ అవగాహన కార్యక్రమాలకోసం నిర్మించిన పోచన్నపేట రైతువేదిక ప్రస్తుతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాయంత్రం వేళల్లో కొందరు వ్యక్తులు రైతువేదికను అనుచిత కార్యకలాపాలకు వినియోగిస్తున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన రైతువేదికలు తమ అసలు లక్ష్యానికి విరుద్ధంగా మారడంపట్ల స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొందరు యువకులు అక్కడ గుమికూడి మద్యంసేవించడం, అసాంఘిక చర్యలకు పాల్పడడంవల్ల మహిళలు, వృద్ధులు ఆ





ప్రాంతానికి వెళ్లేందుకు భయపడుతున్నారని గ్రామస్థులు పేర్కొంటున్నారు. రైతు వేదికలో పరిశుభ్రత కూడా కరువైందని, నిర్వహణ లేకపోవడంతో భవనం నిరుపయోగంగా మారుతోందని వారు ఆవేదన వ్యక్తంచేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రైతువేదిక వద్ద నిఘా ఏర్పాటు చేయడంతోపాటు అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించడంతో పాటు రైతువేదికలను రైతుల అవసరాలకే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి రైతు వేదికకు పూర్వవైభవం తీసుకురావాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

--------------------------------

## జనగామ వార్త



# విద్యార్థులకు పుస్తకాలు అందచేసిన డీసీపీ



**జనగామ, జూన్ 12 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాకేంద్రంలోని శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో శివాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులపంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో డీసీపీ రాజమహేంద్రనాయక్ విద్యార్థులకు రోడ్డుభద్రతా నియమ నిబంధనలను వివరించారు. ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, రహదారులపై అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. విద్యార్థులు చిన్నవయసు నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీచేసి వారి విద్యాభివృద్ధికి ప్రోత్సాహం అందించారు. విద్యతోపాటు సామాజిక బాధ్యతలు, భద్రతా నియమాలపట్ల అవగాహన కూడా ప్రతివిద్యార్థికి అవసరమని డీసీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, శివాజీ ఫౌండేషన్ నాయకులు సిరిపురం వినయ్, మామిడాల భరత్, వడియాల హర్షిత్, శీలంగణేష్, బత్తూరి వినీత్, గూడూరు సాయి తేజ, ములుగు ఆకర్ష, పంతం సాయి ప్రసాద్, ఉప్పల సందీప్, వినీత్, దిలీప్ పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

## - వేప-రాగిచెట్లకు సందీప్‌కుమార్ ఝూ నామకరణం



**బచ్చన్నపేట, జూన్ 12 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలకేంద్రంలోని దుర్గమ్మగుడి భూమి విషయంలో గత కొంతకాలంగా కొనసాగుతున్న వివాదానికి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ ముగింపు పలకడంతో గ్రామస్తులు, ప్రజాసంఘాల నాయకులు హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట సర్పంచ్ అల్వాల నర్సింగరావు ఆధ్వర్యంలో నాయకులు, గ్రామస్తులు కలెక్టర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం దుర్గమ్మగుడి ప్రాంగణంలో ఉన్న వేపచెట్టు, రాగి చెట్లకు కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ పేరును నామకరణం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు 1966లో ప్రజాప్రయోజనాల కోసం గ్రామపంచాయతీకి దానంచేసిన భూమిపై జరిగిన అక్రమ మ్యూటేషన్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపిన కలెక్టర్ వాస్తవాలను గుర్తించి, ఆభూమిని ప్రభుత్వ భూమిగా పరిగణించి గ్రామపంచాయతీ పేరుతో నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. దుర్గమ్మ గుడి స్థలాన్ని పరిరక్షించేందుకు ఆ అమ్మవారే కలెక్టర్ రూపంలో వచ్చి న్యాయంచేశారని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. అనంతరం గ్రామస్తులు కలెక్టర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నల్లగొని బాలకిషన్ గౌడ్, కొండి వెంకటరెడ్డి, మహమ్మద్ మసూద్, మహమ్మద్ గౌస్, బొమ్మెన ఆంజనేయులు, గిరబోయిన బాలసిద్ధులు, కుమ్మరి కేశయ్య, పురాణం శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, మచ్చ నరేందర్, చిలుముల సుధాకర్‌రెడ్డి, కూరల వెంకటరెడ్డి, కర్రే రాజు, గుంటుపల్లి హరి, వార్డు సభ్యులు, కర్రె ప్రశాంత్, కనకం విజయ్, ముద్దసాని అనిల్, కక్కర్ల భవాని, వివిధ కులసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నరాంచెర్లలో ప్రభుత్వభూమిపై అక్రమనిర్మాణాల తొలగింపు




**బచ్చన్నపేట, జూన్ 12 ప్రభాతవార్త:**

బచ్చన్నపేట మండలకేంద్రంలోని చిన్నరాంచెర్ల గ్రామశివారులో సర్వే నంబర్ 174లోని ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించి నిర్మించిన కట్టడాలను రెవెన్యూ అధికారులు శుక్రవారం తొలగించారు. తహశీల్దార్ హుస్సేన్ ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని ప్రభుత్వ భూమిపై నిర్మించిన అక్రమ కట్టడాలను జేసీబీ సహాయంతో తొలగించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు ఈసందర్భంగా హెచ్చరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎలాంటి ఆక్రమణలను సహించబోమని స్పష్టంచేశారు. ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ ఆదేశాలమేరకు రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంఆర్ఐ వంశీకృష్ణ, జిపివోలు సుర్యప్రకాష్, యాకయ్య రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# అకాల వర్షంతో తడిసిన ధాన్యం..

## - రైతుల ఆందోళన



**బచ్చన్నపేట, జూన్ 12 ప్రభాతవార్త:**

బచ్చన్నపేట మండలపరిధిలో కురిసిన అకాలవర్షాలకు కొనుగోలు కేంద్రాల్లో నిల్వఉంచిన ధాన్యంతడిసి రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. సరైనరక్షణ చర్యలు లేకపోవడంతో ధాన్యంనీటిలో నానిపోవడం, గోనెసంచులు తడవడంవల్ల నాణ్యత దెబ్బతింటుందని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని తగిన విధంగా టార్పాలిన్లతో కప్పకపోవడం, వర్షపునీరు నిల్వఉండటంతో పెద్దఎత్తున ధాన్యంతడిసినట్లు రైతులు తెలిపారు. ఇప్పటికే పంటసాగులో నష్టాలుఎదుర్కొన్న రైతులకు ఈ పరిస్థితి మరింత భారంగా మారిందన్నారు. తడిసిన ధాన్యాన్ని అధికారులు వెంటనే పరిశీలించి నష్టపరిహారం అందించడంతోపాటు కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. అలాగే కొనుగోలుకేంద్రాల్లో సరిపడా టార్పాలిన్లు, భద్రతా ఏర్పాట్లు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. అకాల వర్షాల కారణంగా ధాన్యంనాణ్యత తగ్గితే రైతులకు ఆర్థికనష్టం తప్పదని, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని స్థానిక రైతుసంఘాల నాయకులు కోరారు.

# ఘనంగా వెల్కమ్ బ్యాక్ టు స్కూల్ నిర్వహించిన గీతాంజలి స్కూల్

నర్సంపేట, జూన్ 12, ప్రభాతవార్త

ఘనంగా వెల్కమ్ బ్యాక్ టు స్కూల్ కార్యక్రమాన్ని గీతాంజలి సంస్థ వారు నిర్వహించారు. ఎన్నెన్నో ఆశలతో తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపించి విద్యను అభ్యసించి వారు ఉత్తమ విద్యార్థులుగా రాణించాలని ఎన్నో కలలు కంటుంటారు వారి కలలని తన కలలుగా భావించే గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు వినూత్నమైన పద్ధతిలో గీతాంజలి డీజీ ప్రైమరీ పాఠశాలలో వెల్కమ్ బ్యాక్ టూ స్కూల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి ఔరా అనిపించారు. విద్యార్థుల తల్లిదండ్రుల మనోవాంఛను తీర్చేలా పండితుల సమక్షంలో కార్యక్రమాన్ని ప్రారంభించి వారి తల్లిదండ్రులకు



శుభసూచకాన్ని పరిచయం చేశారు. అనంతరం నూతన విద్యార్థులచే అక్షరాభ్యాసం సరస్వతి మాత పూజ అనంతరం జరిపించి వారి ఆనందానికి పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల డైరెక్టర్లు, ప్రిన్సిపాల్స్ పాల్గొని కార్యక్రమాన్ని ఆద్యంతం సజావుగా జరిగేలా బాధ్యత వహించారు. అక్షరాభ్యాసం అనంతరం ఈ నూతన సంవత్సరం విద్యను అభ్యసించడానికి వచ్చిన విద్యార్థులు వారికి విద్యా బుద్ధులు నేర్పించే గురువులను సబ్జెక్టుల వారిగా కలుసుకొనే పరిచయ కార్యక్రమంలో విద్యార్థులు ఉల్లాసంగా పాల్గొని వారి గురువుల పేర్లను వారు విషయాన్ని ఆసక్తిగా తెలుసుకొని వారి ఆత్మీయ పలకరింపుకు చిన్నారి విద్యార్థులు పులకరించిపోయారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు వేద పాఠశాలకు వచ్చామా అనేటువంటి అనుభూతిని మేము పొందామని ఇక్కడి వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉందని ముఖ్యంగా ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల ఆత్మీయ పలకరింపు మనసుకు ఎంతో హాయిని ప్రశాంతతను ఇచ్చిందని ఇలాంటి విద్యా సంస్థలో మా పిల్లల్ని చదివించడం ఎంతో నమ్మకాన్ని ఇచ్చిందని ఈ సందర్భంగా తెలియజేశారు.

# మట్టి దందాలో అధికారులకు వాటాలు

**-జిల్లా కలెక్టర్, మైనింగ్ అధికారుల అండతోనే మొరం దందా**

**-బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర పార్టీ నాయకులు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

నర్సంపేట, జూన్ 12, ప్రభాతవార్త

అక్రమంగా చెరువు మట్టి తవ్వకాలు చేస్తున్నారని నివారించేందుకు వెళ్లిన రెవిన్యూ సిబ్బంది మట్టి మాఫియా దారులు దాడికి పాల్పడటం హేయమైన చర్య అని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరెడ్డి కనసన్నలోనే మట్టి మాఫియా నడుస్తుందని ఆరోపించారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇరిగేషన్ శాఖ, రెవెన్యూ అధికారుల నుండి అక్రమంగా అనుమతులను పొంది మట్టి దందా నిర్వహిస్తున్నారని తెలిపారు. నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు మట్టి మాఫియాగా మారారని మండిపడ్డారు. నర్సంపేటలో ఎన్ని చోట్ల మట్టికి అధికారులు అనుమతులు ఇచ్చారు, ఎంత మట్టిని తరలించారు ఎమ్మెల్యే ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల సంపదను కొద్ది మంది కాంగ్రెస్ నాయకులకు ఎమ్మెల్యే దోచిపెడుతున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారం ముసుగులో మట్టి దందా నిర్వహిస్తున్నారని ఆరోపించారు. అనుమతులు ఇచ్చిన అధికారుల పైన ఎంక్వైరీ చెయ్యాలి మట్టి దందాతో రాష్ట్ర ప్రభుత్వం నష్టపోతుందని పేర్కొన్నారు. నిబంధనలు పాటించాలని అడిగిన అధికారుల పైన ఈ రకంగా విచ్చలవిడిగా దాడులు చేస్తున్నారూ అన్నారు. పై అధికారులు మాటను విని కింది స్థాయి సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. రెవెన్యూ సిబ్బంది పై దాడిని కాంగ్రెస్ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



ఖండించకపోవడం హేమమైన చర్య అన్నారు. నియోజకవర్గంలో ఎంత మందికి ఏ ప్రాతిపాదికన అనుమతులు ఇచ్చారూ చెప్పాలని డిమాండ్ చేశారు. కింది స్థాయి సిబ్బంది పై దాడులకు మీ నాయకులను పురమహిస్తున్నారని పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. అధికార పార్టీ నాయకుల ప్రోత్సాహంతో అక్రమ మట్టి తవ్వకాలు పెరుగుతున్నాయని, నిబంధనలు అమలు చేయడానికి ప్రయత్నిస్తున్న అధికారులపై దాడులు చేయడం సిగ్గు మాలిన చర్య అన్నారు. నర్సంపేటలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా గాడి తప్పిందని అన్నారు. ఎమ్మెల్యే బెదిరింపులతో పోలీస్, రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు మట్టి మాఫియా కు సహకరిస్తున్నారని ఆరోపించారు.

కాంగ్రెస్ పాలనలో అధికారులకే రక్షణ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. స్థానిక కాంగ్రెస్ నాయకుని పేరు మీద అనుమతులు ఇచ్చిన అధికారులు కేసులు ఎవరి పైన పెట్టారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్ని క్యూబిక్ మీటర్‌లకు అనుమతులు ఇచ్చారు, ఎంత తరలించారు. అధికారులు విచారణ చేసి వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. రంగయ్య చెరువు ఫారెస్ట్ అధికారుల ఆధీనంలో ఉంటే ఇరిగేషన్ అధికారులు ఎలా పర్మిషన్ ఇస్తారు అన్నారు. ఫారెస్ట్ అధికారులు రెవిన్యూ అధికారులు పై ఫిర్యాదులు చేస్తారు, ఈ నియోజకవర్గంలో పాలన ఎలా ఉందో దీనికి ఇదే నిదర్శనం అన్నారు. అవినీతి దందాలకు లైసెన్స్‌లు ఇస్తున్నారు, మట్టి కాంగ్రెస్ వాళ్ళ అయ్యాదా అని ప్రశ్నించారు. నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండలంలో గ్రీన్ ఫీల్డ్ హైవే 10 కి.మీ వస్తుంది. 300 క్యూబిక్ మీటర్ అనుమతులు తీసుకున్నరని, 10కి.మీలకు ఎన్ని క్యూబిక్ మీటర్ మట్టి అవసరం అవగాహన ఉందా అని అన్నారు. తప్పుడు అనుమతులతో ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారని మండిపడ్డారు. 5వ షెడ్యూల్‌లోని ఏజెన్సీ గ్రామలైనా రాజుపేటలో కెనాల్ మట్టినీ మింగేశారని చెప్పారు. మట్టి దందాలో అన్ని శాఖల అధికారులకు వాటా ఉందన్నారు. వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే మా ప్రభుత్వంలో మీరు చేసిన పనికి ప్రతి చర్య ఉంటుందని హెచ్చరించారు. మట్టి టిప్పర్ లకు పోలీస్ ఎస్కార్ట్ పెడుతున్నారు.

రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుంది తప్పు చేసిన వారు ఎవరైనా వదిలిపెట్టేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కెళ్లపల్లి రవిందర్ రావు, పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకట నారాయణ గౌడ్, మాజీ ఎంపీపి నల్లా మనోహర్ రెడ్డి, రాష్ట్ర ఖనజాభివృద్ధి సంస్థ డైరెక్టర్ నాడెం శాంతి కుమార్, కౌన్సిలర్లు మండల శ్రీదేవి శ్రీనివాస్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి, శ్రీధర్ రెడ్డి, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు, గోనె యువరాజు, క్లస్టర్ బాధ్యులు, నాయిని వేణు చంద్, మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు, పెండెం వెంకటేశ్వర్లు, కడారి కుమారస్వామి, వార్డు అధ్యక్షులు, యూత్ ప్రధాన కార్యదర్శి, పట్టణ మహిళా కార్యదర్శి చింతం విజయ రాణి తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఉపాధి హామీ చట్టం చేయాలి

నర్సంపేట, జూన్ 12, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపయోగపడే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం రద్దుచేసి వి బి జి రాంజీ అనే నూతన ఉపాధి చట్టమును కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిందని ఇది ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీల పొట్ట కొట్టడమేనని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలరాజు అన్నారు. శుక్రవారం పట్టణంలో జరిగిన ఏఐకేఎంఎస్ జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన వి బి జి రాంజీ నూతన ఉపాధి హామీ చట్టంను వ్యతిరేకిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిందని అదే క్రమంలో పంజాబ్ ప్రభుత్వం గత తమిళనాడు ప్రభుత్వం కూడా తమ రాష్ట్రాలలో ఈ పథకాన్ని అమలు చేయబోమని ప్రకటించాయని గుర్తు చేశారు. ఈ నూతన చట్టను వ్యతిరేకిస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం నూతన ఉపాధి హామీ పథకమును ఆ రాష్ట్రంలో అమలు చేస్తున్నారని అన్నారు. నేడు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మల్లగుల్లాలు పడుతూ మోడీ తీసుకువచ్చిన ఉపాధి హామీ చట్టం అమలు చేయడానికి పావులు కదుపుతున్నదని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో తిరుపతి బొమ్మెడ సాంబయ్య, కుర్రి ఐలయ్య భీమగాని మల్లయ్య, ఇట్టబోయిన తిరుపతి, పనికర రవి, సల్పాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# పత్తి సాగుకు అధిక సాంద్రత పద్దతి ఎంతో మేలు



చెన్నారావుపేట, జూన్ 12, ప్రభాతవార్త

పత్తి పంట సాగుకు అధిక సాంద్రత పద్దతి ఎంతో మేలు అని కృషి విజ్ఞాన కేంద్రం సేద్య విభాగ శాస్త్రవేత్త డా.సిహెచ్ సౌమ్య అన్నారు. మండలంలోని కోనాపురం గ్రామంలో జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా శుక్రవారం అధిక సాంద్రత పత్తిసాగుపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఇందులో పాల్గొన్న శాస్త్రవేత్త మాట్లాడుతూ ఈ విధానం వల్ల కూలీల సంఖ్య పంట కాలం తగ్గి అధిక దిగుబడి వస్తుందన్నారు. పంట పూర్తికాగానే ఇతర పంటలు వేసుకోవడం వల్ల రైతులకు ఆధాయం లభిస్తుందన్నారు. ప్రస్తుతం ఈ విధానం పాటిచడం వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. దీనిపై ఎలాంటి సందేహాలు, అనుమానాలు ఉన్న సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించాలన్నారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి గోపాల్‌రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మైదం రాకేష్, ఉపసర్పంచ్ మండల నర్సింహరాములు, ఏఈవో శశికుమార్, కేవికే యంగ్ ప్రొఫెషనల్ హర్షారెడ్డి, సాయిచంద్ తదితరులు ఉన్నారు.

## ప్రీప్రైమరి స్కూల్‌లో బోధనకు దరఖాస్తు ఆహ్వానం

చెన్నారావుపేట, జూన్ 12, ప్రభాతవార్త

మండలంలోని ప్రీప్రైమరి పాఠశాలల్లో బోధించేందుకు తాత్కాలిక పద్ధతిన ఉద్యోగాల భర్తికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో పాపమ్మ తెలిపారు. ఈ విద్యాసంవత్సరానికి గాను మండలంలోని చెన్నారావుపేట, కోనాపురం, ఎల్లాయిగూడెం, తిమ్మరాయినిపహాడ్ ఎస్సీకాలనీలలో ప్రభుత్వం ప్రీప్రైమరి స్కూళ్లను మంజూరి చేసిందన్నారు. ఇందులో ఇన్‌స్ట్రక్టర్ ఆయా పోస్టుల భర్తికి అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు తీసుకుంటామన్నారు. ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్‌తో పాటు డిప్లమా ఇన్ ఫ్రీ ఇద్యుకేషన్, నర్సరీ ఎడ్యూకేషన్ కాని లేదా రెండు సంవత్సరాల ఎర్లీచైల్డ్ ఎడ్యూకేషన్ ప్రోగ్రామ్, బ్యాచలర్ ఆఫ్ ఎడ్యూకేషన్ నర్సరీ ప్రోగ్రామ్ చేసిన వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. అలాగే ఆయా పోస్టుకు ఏడవ తరగతి పాసై ఉండాలన్నారు. 18 నుండి 44 సంవత్సరాలు వయసు కలిగిన వారు అర్హులన్నారు. ఆయా గ్రామపంచాయతీలలో నివాసం ఉండే మహిళలకు మాత్రమే మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ నెల 19 లోపు అభ్యర్థులు సంబంధిత విద్యార్హత సర్టిఫికెట్లతో ఎంఈవో కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

దుగ్గొండి, జూన్ 12, ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన దుగ్గొండి మండలం రేకంపల్లి గ్రామంలో జరిగింది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రేకంపల్లి గ్రామానికి చెందిన నీరటి వేణు(38) వరంగల్ టూ డిపోలో కాంట్రాక్టర్ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడన్నారు. ఈ క్రమంలో గురువారం ఉదయం 5గంటల సమయంలో ఇంటి నుంచి బయల్దేరాడన్నారు. కాగా గిర్నిబావి సమీపంలో గల లోకేశ్వర రైస్‌మిల్ సమీపంలోకి రాగానే వేణు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం ప్రమాదానికి గురై రోడ్డుపై పడపోవడంతో తీవ్ర గాయాలయ్యాయన్నారు. దీంతో అటుగా వెళుతున్న వాహనదారులు, పోలీసులకు 108 వాహనానికి సమాచారం అందించడంతో ఎంజీఎంకు తరళించారన్నారు. మెరుగైన చికిత్స కోసం వరంగల్‌లో ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరళించగా చికిత్స పొందుతూ మృతిచెందాడన్నారు. మృతుని భార్య పోలీసుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారన్నారు. ఇంటికి పెద్ద దిక్కు మృతిచెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

## సింగరేణి బొగ్గు పరిశ్రమల రక్షణ కోసం

# సింగరేణి భవిష్యత్తుకు బిఎంఎస్ కార్మిక భరోసా యాత్ర

**సింగరేణి కోల్ మెన్స్ కార్మిక సంఘం అధ్యక్షుడు అప్పాని శ్రీనివాస్**

భూపాలపల్లి , జూన్ 12, ప్రభాతవార్త




సింగరేణి బొగ్గు పరిశ్రమల రక్షణ కోసం సింగరేణి భవిష్యత్తుకై బిఎంఎస్ ఖీ కార్మిక భరోసా యాత్ర ఖీ సింగరేణి కోల్ మెన్స్ కార్మిక సంఘం అధ్యక్షుడు అప్పాని శ్రీనివాస్ అన్నారు.భూపాలపల్లి ఎరియాలో కేటీకే 8 ఇంక్లైన్ లో శుక్రవారం మొదటి షిఫ్ట్ లో బి ఎం ఎస్ ఫిట్ సెక్రటరీ అడపా రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ లో బి ఎం ఎస్ కార్మిక భరోసా యాత్ర కు ముఖ్యఅతిథిగా సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం బి ఎం ఎస్ అధ్యక్షులు అప్పాని శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ.. సింగరేణి బొగ్గు పరిశ్రమల రక్షణ కోసం చేపడుతున్న ఉద్యమ కార్యక్రమాల్లో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సింగరేణి అభివృద్ధిపై గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలకు కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని కార్మికులను కలుసుకొని సింగరేణి సంస్థ భవిష్యత్తు కార్యాచరణ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో జరిగగే పోరాటంలో కార్మికులు కలసిరవాలని కోరారు.సింగరేణిలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీల అమలులో నిరక్ష ్యంల కొనసాగుతోందని ఆరోపించారు. కోల్‌బెల్ట్ ప్రాంత ప్రజాప్రతినిధులు కార్మిక సమస్యలపై స్పందించకుండా, సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యాన్ని పెంచడం సంస్థ భవిష్యత్తుకు ప్రమాదకరమని అన్నారు.కార్మికులకు ఇచ్చిన ప్రధాన హామీలు అమలు చేయాలి:కార్మికుల మారుపేర్ల సమస్యలు, విజిలెన్స్ కేసుల పరిష్కారం కోల్‌బెల్ట్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు ప్రతి కార్మికుడికి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు రెండు గుంటల స్థలం అందజేయడంఅన్ని కేటగిరీలకు మెరుగైన క్యాడర్ స్కీమ్ అమలుసింగరేణికి నూతన బొగ్గు గనులు తీసుకురావడంకారుణ్య నియామకాల కొనసాగింపు, నూతన ఉద్యోగాల నోటిఫికేషన్ల విడుదప్రభుత్వ బకాయిలను వెంటనే చెల్లించి సింగరేణి సంస్థను ఆర్థికంగా బలోపేతం చేయడంసింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీల అమలులో గుర్తింపు సంఘం, ప్రాతినిధ్య సంఘాలు విఫలమయ్యాయని విమర్శించారు. సింగరేణిని రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా సంస్థ దీర్ఘకాల ప్రయోజనాల కోసం కాపాడాల్సిన అవసరం ఉందన్నారు.కార్మికుల ఉద్యోగ భద్రత, సింగరేణి పరిరక్షణ కోసం జరిగే పోరాటంలో కార్మికులు కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమానికి పాల్గొన్నవారు బి ఎం ఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వెలబోయిన సుజేందర్, బ్రాంచి కార్యదర్శి రేణికుంట్ల కాదారి శంకర్, నారాయణ శీలం రాజు ,మల్లేష్,, శ్రవణ్ , కనకయ్య, ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**జయశంకర్ వార్త**

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## పోగొట్టుకున్న సెల్ ఫోను ఇచ్చిన ఎస్సై జి అమూల్య

టేకుమట్ల జూన్ 12 ప్రభాతవార్త




పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన ఏసుబాబు పనుల నిమిత్తం టేకుమట్లకు వచ్చి తిరిగి ప్రయాణంలో పోగొట్టుకున్న సెల్ ఫోను తిరిగి అప్పగించిన టేకుమట్ల ఎస్సై జి అమూల్య. వివరాలకు వెళితే పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన ఏసుబాబు అనే వ్యక్తి పనుల నిమిత్తం గిద్దె ముత్తారం గ్రామంలో ఉంటూ మేస్త్రి పని చేస్తున్నారు. మేస్త్రి పని నిమిత్తం టేకుమట్ల మండల కేంద్రానికి వచ్చి తిరుగు ప్రయాణంలో ఓ పి పి ఓ మొబైల్ సెల్ ఫోన్ సుమారు రూ.16000 వేల సెల్ ఫోన్ పోగొట్టుకోవడం జరిగినది. ఇట్టి విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అట్టి ఫోన్ను వెతికి తిరిగి ఏసు బాబుకు ఇచ్చినట్లు. టేకుమట్ల ఎస్సై జి అమూల్య తెలిపారు.

## హత్యాయత్నం కేసులో ఇద్దరు అరెస్టు

టేకుమట్ల జూన్ 12 ప్రభాతవార్త



టేకుమట్ల మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన. బచ్చల చిన్న రవిపై హత్య యత్నం చేసిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు. టేకుమట్ల ఎస్సై అమూల్య తెలిపారు. వివరాల్లోకి వెళితే వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన. బచ్చల చిన్న రవి రాత్రి నిద్రపోయిన సమయంలో అతని భార్య అయినా బచ్చల లక్షి ్మ, ఆమె ప్రియుడు ఈర్ల రవితో కలిసి బుధవారం రాత్రి రవిని విద్యుత్ షాక్ తో అత్యాయత్నం చేయగా కట్టి విషయం గమనించిన రవి నిద్ర నుండి మేలుకొని వారిని గమనించారు. అట్టి విషయంపై బచ్చల చిన్న రవి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి బచ్చల లక్షి ్మ, ఈర్ల రవి లను రిమాండ్కు తరలించినట్టు ఎస్సై జి అమూల్య తెలిపారు.

## సింగరేణి కార్మికులతో మమేకమైన సిరికొండ

భూపాలపల్లి, జూన్ 12, ప్రభాతవార్త



సింగరేణి కార్మికులతో మమేకమైన శాసన మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి . శుక్రవారం ఉదయం భూపాలపల్లి ఏరియా కేటీకే 5 ఇంక్లైన్ లో భూపాలపల్లి శాసనసభ్యులు మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి పర్యటిస్తూ క్యాంటీన్, డిస్పాచ్, మ్యాన్ రైడింగ్ తదితర ప్రాంతాలను సందర్శిస్తూ కార్మికులతో ముచ్చటించారు. వారి సమస్యలపై ఆరా తీసారు వారు నీటి సమస్య ఉందని కార్మికులు సిరికొండ మధుసూదనాచారి దృష్టికి తీసుకురాగా వెంటనే సింగరేణి జనరల్ మేనేజర్ కు ఫోన్ చేసి నీటి సమస్యను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించాలని సూచించారు. శుక్రవారం సాయంత్రం భూపాలపల్లి పట్టణంలో మాజీ మంత్రి హరీష్ రావు సింగరేణి సదస్సు ఉన్న నేపథ్యంలో కార్మికులను ఆహ్వానించారు.. ఈ కార్యక్రమంలో నాయకులు దేవరకొండ మధు, వెన్నంపల్లి కృష్ణమూర్తి, ముద్దసాని కిరణ్, జరుపుల కిషన్, వనం అనిల్, అరిగే సుధాకర్, క్రిష్ణ, బుర్ర కొమురయ్య , పులి మధు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ కిందపడి మెకానిక్‌కు తీవ్ర గాయాలు

గణపురం,జూన్ 12,ప్రభాత వార్త,



గణపురం మండలం, నగరంపల్లి: గణపురం మండలం నగరంపల్లి శివారులోని అప్పయ్యపల్లి రోడ్డుపై ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డుకు వాటర్ క్యూర్ చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ మెకానిక్ వెంకన్న ట్రాక్టర్ కింద పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు.సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన వెంకన్నను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో ఆయనకు శరీరంపై తీవ్ర గాయాలు అయినట్లు తెలుస్తోంది.ప్రమాదానికి గల పూర్తి కారణాలు ఇంకా తెలియరాలేదు. వెంకన్న ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఈ ఘటనతో స్థానికంగా ఆందోళన నెలకొంది.

## మా ఊరి చెరువు చేపలు మాకే అమ్మాలి

**రోడ్డుపై బైఠాయించిన పిడిసిల్ల, ఎల్లారెడ్డిపల్లె గ్రామస్థులు...**

మొగుళ్లపల్లి, జూన్ 12, ప్రభాత వార్త:

"మా ఊరి చెరువు చేపలు మాకే అమ్మాలి" అని డిమాండ్ చేస్తూ మండలంలోని పిడిసిల్ల, ఎల్లారెడ్డిపల్లె గ్రామ ప్రజలు రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు.చెరువులోని చేపలను స్థానిక ప్రజలకు విక్రయించకుండా, అధికార పార్టీ అండదండలతో ఒక ముదిరాజు సోదరుడు రాత్రి వేళల్లో చేపలు పడుతూ సొమ్ము చేసుకుంటున్నాడని గ్రామస్థులు ఆరోపించారు. దీనిపై 15 రోజుల క్రితమే గ్రామపంచాయతీ తీర్మానం చేసినా అధికారులు పట్టించుకోలేదు.చెరువులో 14 ఎకరాలు మాత్రమే ప్రభుత్వ భూమి అని, మిగిలిన భూమంతా పిడిసిల్ల, ఎల్లారెడ్డిపల్లె గ్రామాల ప్రజల ఎస్సీల పట్టా భూమి అని వారు పేర్కొన్నారు.స్థానిక ప్రజలకు చేపలు విక్రయించిన తర్వాతే సిటీకి తరలించాలని డిమాండ్ చేశారు. పిడిసిల్ల సర్పంచ్ నైనకంటి మమత, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ జెన్ కో ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్న ఉద్యోగ సంఘాలు,

గణపురం,జూన్ 12,ప్రభాతవార్త,



రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థలో ప్రైవేటీకరణను జెన్ కో చర్యలను ఉద్యోగ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. జెన్ కో ఉద్యోగులు ఆందోళన వ్యక్తంచేశారు. యాదాద్రి విద్యుత్ కేంద్రంలో బొగ్గు నిర్వహణ బూడిద నిర్వహణ కేంద్రాల పనులను మూడు సంవత్సరాల పాటు ప్రైవేట్ సంస్థల ద్వారా నిర్వహించేందుకు యాజమాన్యం టెండర్లు ఆహ్వానించినట్లు సమాచారం. ఈ టెండర్ల మొత్తం విలువ సుమారు 255 కోట్ల రూపాయలు ఉండొచ్చని ఉద్యోగులు అంచనా వేస్తున్నారు.ఒకవైపు సంస్థలో ఉద్యోగులు అధికంగా ఉన్నారని విద్యుత్ నియంత్రణ సంస్థ సమక్షంలో పేర్కొన్న యాజమాన్యం, మరోవైపు రాష్ట్రానికి అత్యంత కీలకమైన విద్యుత్ కేంద్రాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు ప్రయత్నించడం విచారకరమని ఉద్యోగులు అభిప్రాయపడ్డారు. యాదాద్రి కేంద్రానికి అవసరమైన సిబ్బందిని సరైన సంఖ్యలో నియమించకుండా చాలా కాలంగా నిరక్ష ్యంల్ల చేస్తున్న యాజమాన్యం, ఇప్పుడు కీలక విభాగాలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం మరింత ఆందోళన కలిగిస్తోందని తెలిపారు.తక్షణమే టెండర్లను రద్దు చేసి, జెన్ కో కేంద్రాలను సంస్థ ఉద్యోగులతోనే నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరసన కార్యక్రమాలను ప్రారంభిస్తామని ఉద్యోగ సంఘాలు హెచ్చరించాయి.

## సూపరిండెంట్ ఇంజనీర్‌కు ఘన సన్మానం

భూపాలపల్లి, జూన్ 12, ప్రభాతవార్త

భూపాలపల్లి విద్యుత్ శాఖ నూతన సూపరిండెంట్ ఇంజనీర్ గా బదిలీపై వచ్చిన ఏ రమేష్ ను శుక్రవారం ఘనంగా సన్మానం చేశారు. భూపాలపల్లి ఎస్ ఈ గా పనిచేసిన మల్హార్ నాయక్ ఇతర ప్రాంతానికి బదిలీ కాగా ఆయన స్థానంలో రమేష్ ను ట్రాన్స్ఫర్ చేశారు. కాగా శుక్రవారం తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎంఎ అక్రముద్దీన్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలసి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



# రాకేష్‌రెడ్డి ఈక్లాస్ యాప్ ప్రారంభం

**-నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి**

మహబూబాబాద్ టౌన్, జూన్12, ప్రభాతవార్త:

నిరుద్యోగ యువతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్‌రెడ్డి రూపొందించిన ఉచిత రాకేష్‌రెడ్డి ఈక్లాస్ యాప్‌ను శుక్రవారం స్థానిక ఆర్గిగార్డెన్‌లో మాజీ మంత్రి సత్యవతిరాథోడ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎంపి కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, మాజీ జెడ్పిచైర్‌పర్సన్ ఆంగోతు బిందుల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని బీఆర్ఎస్ హయాంలో ఒక లక్షా 67వేల ఉద్యోగాలు విడుదల చేయడం జరిగిందని,



కాంగ్రెస్ రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులకు మొండిచెయి చూపారన్నారు. ప్రతి ఒక్కరు విద్యార్థి దశ నుండే నైపుణ్యం పెంచుకోవడం పట్ల దృష్టిసారించాలని పట్టాలు పొందడం కంటే ప్రతిభను పెంచుకోవడంపై దృష్టి సారించాలన్నారు. పోలీస్ శాఖలో 19వేల ఉద్యోగాలతో పాటు ఆయా శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులన్నింటిని కలిపి మెగా నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి యువకుడు, విద్యావంతుడు అవడంతో నిరుద్యోగ యువత మనసు తెలుసుకొని ఇలాంటి ఆవిష్కరణలు తేవడం అభినందనీయం అన్నారు. 10ఏళ్ల అధికారానికి దూరమైన కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ అధికారం పోతుందెమో అన్న భయంతో నిరుద్యోగులకు హామి ఇచ్చింది తప్పా బాధ్యతతో ఇవ్వలేదన్నారు. గత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్ రెడ్డి స్వల్ప తేడాతో ఓటమి చెందినప్పటికీ మొక్కవోని సంకల్పంతో ఉమ్మడి జిల్లాలో తిరుగడం బీఆర్ఎస్ పార్టీకి విద్యార్థులు నిరుద్యోగ యువత పట్ల ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, యాళ్ల మురళిరెడ్డి, అనిల్, డాక్టర్ వివేక్, భీమానాయక్, రవినాయక్, విద్యాసాగర్, బాలునాయక్, బిక్షానాయక్, అశోక్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.




# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

మహబూబాబాద్ టౌన్, జూన్12, ప్రభాతవార్త:




బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ నాగవాణి అన్నారు. శుక్రవారం ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ, షేర్ ఎన్‌జివో సంస్థ సంయుక్తంగా కోర్టు ప్రాంగాణం నుండి తహశీల్దారు కార్యాలయం మీదుగా తిరిగి కోర్టు వరకు నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ నాగవాణి మాట్లాడుతూ ప్రభుత్వం ఉచిత విద్యను అందిస్తున్నా హోటళ్లలో, ఇటుక బట్టీలలో ఇంకా పిల్లలు మగ్గిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా న్యాయసేవాధికారి సంస్థ చెన్నమల్లారెడ్డి మాట్లాడుతూ 14ఏళ్ల లోపు పిల్లలతో ఎలాంటి పనులు చేయించినా అది నేరమని, అలాగే వారికి జైలుశిక్షతో పాటు భారీ జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ క్రాంతి కుమార్, టౌన్ సిఐ, ఎస్సైలు, డోర్నకల్ సిడిపివో శ్రీలక్ష్మి, శ్రీకాంత్ రెడ్డి, శ్రావణి, ఎన్‌జీవోస్ ప్రతినిధులు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# గ్యాస్ వినియోగదారులు ఈకెవైసి పూర్తి చేసుకోవాలి

మహబూబాబాద్ టౌన్, జూన్12, ప్రభాతవార్త:



గ్యాస్ వినియోగదారులు తప్పనిసరిగా ఈకెవైసి పూర్తిచేసుకోవాలని హెచ్.పి మహబూబాబాద్ గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ బోనగిరి ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గ్యాస్ కనెక్షన్ కలిగి ఉండి ఉప్పటి వరకు ఈ కెవైసి చేసుకోని వారు వెంటనే పూర్తిచేసోవాలని లేనియెడల ప్రభుత్వ ప్రయోజనాలకు, సబ్సిడి ప్రయోజనాలకు అంతరాయం కలిగే అవకాశం ఉందన్నారు. వినియోగదారుల సౌకర్యార్థం గ్యాస్ ఏజెన్సీలో ప్రత్యేక ఈకెవైసి కార్యక్రమం నిర్వహిస్తున్నామని వినియోగదారులు తమ ఆధార్ కార్డు, ఫోన్‌నెంబర్‌తో కార్యాలయానికి వచ్చి ఈకెవైసి చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా గ్యాస్ సిలిండర్ డెలివరి సమయంలో ఏజెన్సీ డెలివరి సిబ్బంది వినియోగదారుల వద్దకు వెళ్లి ఈకెవైసి ప్రక్రియను నిర్వహిస్తున్నారని ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో సూచించారు.

# పాతబజార్‌లో రీడింగ్ రూం ఏర్పాటు చేయాలి

మహబూబాబాద్ రూరల్, జూన్12, ప్రభాతవార్త:

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని పాత బజార్ ప్రాంతంలో విద్యార్థులు, నిరుద్యోగ యువత, మహిళలు, పాఠకుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక రీడింగ్ రూమ్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రజా సంఘాల జెఏసి నాయకులు శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డిని కలిసి కోరారు. ఈ సందర్భంగా టిపి జెఏసి జిల్లా కన్వీనర్ మామిడాల సత్యనారాయణ, స్టేట్ కోకన్వీనర్ మైస శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గ్రంథాలయం కొత్త బజార్‌లో మాత్రమే ఉండడం వలన పాత బజార్ పరిధిలోని 19వార్డుల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు, నిరుద్యోగ యువత దూర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడం వలన సమయం, ఖర్చు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ జానీ, న్యాయవాది ఆనందకుమార్‌లు పాల్గొన్నారు.



# యూరియా వాడకాన్ని తగ్గించాలి

**-జిల్లా వ్యవసాయ అధికారి విజయచంద్ర**

మహబూబాబాద్ రూరల్, జూన్12, ప్రభాతవార్త:



రైతులు యూరియా వాడకాన్ని తగ్గించాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయచంద్ర సూచించారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ అధిక మోతాదులో రసాయన ఎరువులు వాడడం వలన భూసారం లోపించి పంట దిగుబడి తగ్గుతుందన్నారు. నానో డిఏపి, నానో యూరియా వాడకం పెంచాలని, జీలుగు, జనుము, పెళ్లి పెసర లాంటి పచ్చిరొట్ట విత్తనాలను వేసి భూమిలో కలియదున్నాలని తెలిపారు. రైతులకు యూరియా సరిపడా అందించడం జరుగుతుందని ఫెర్టిలైజర్ యాప్ ద్వారా మాత్రమే బుక్ చేసుకొని రైతులు కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి, సొసైటి సీఈవో ప్రమోద్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

# ఫెర్టిలైజర్ యాప్ ద్వారానే రైతులకు యూరియా పంపిణీ

**-వ్యవసాయ అధికారి కే.రాజు**

బయ్యారం, జూన్12, ప్రభాతవార్త:

బయ్యారం మండలంలో 2026-27సంవత్సరం ఖరీఫ్ పంట కాలానికి రైతులకు కావాల్సిన యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి కే.రాజు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యూరియా పంపిణీ బుకింగ్ ద్వారా ఈ నెల 15నుండి ప్రారంభం కానున్నట్లు తెలిపారు. మండలంలోని కంబాపల్లి, బయ్యారం, లక్ష్మీపురం, గంధంపల్లి, ఉప్పలపాడు సొసైటిలతో పాటు మండలంలోని కొత్తపేట, బయ్యారం ఆగ్రోస్ కేంద్రాలలో యూరియా నిల్వలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. యూరియా పంపిణీ పూర్తిగా ఫెర్టిలైజర్ యాప్ ద్వారానే నిర్వహించడం జరుగుతుందని రైతులు గమనించి వ్యవసాయ అధికారులకు సహకరించాలని కోరారు. యాప్ వినియోగంలో సాంకేతిక సమస్యలు ఉంటే ఏఈవోలు, వాలంటరీల ద్వారా సహాయం పొందాలని సూచించారు.



# వృద్ధాలను రోడ్లపై వేయకూడదు

**-మున్సిపల్ కమిషనర్ వినోద్ కుమార్**

మహబూబాబాద్ టౌన్, జూన్12, ప్రభాతవార్త:



చికెన్‌షాప్ యాజమానులు వ్యర్థాలను రోడ్లపై వేయకూడదని ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే వారి చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం చికెన్‌షాప్ యాజమానులు, పందుల పెంపకం దారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాలువలపై షాపులు పెట్టకూడదని, ప్లాస్టిక్ కవర్లు నిషేదించి స్టీల్‌బాక్సులు వాడాలని అలాగే ప్రతి ఒక్కరు ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. అలాగే పట్టణంలో సంచరిస్తున్న పందులను తక్షణమే పట్టణం నుండి బయటకు తరలించాలని లేనియెడల చర్యలు తీసుకుంటామన్నారు. మేనేజర్ అంకుశావలి, శానిటరి ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, శ్రీహరి, సెక్షన్ క్లర్క్ శ్రీనివాస్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు పెంచాలి

**-కలెక్టర్ స్నేహశబరీష్**

మహబూబాబాద్ టౌన్, జూన్12, ప్రభాతవార్త:

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు పెంచాలని జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి అంగన్వాడి ప్రాజెక్టులు, అంగన్వాడి కేంద్రాలలో చదువుతున్న పిల్లల వివరాలు ఖాళీగా ఉన్న పోస్టుల సంఖ్య పూర్తి సమాచారం సిద్ధం చేయాలని వచ్చే విద్యాసంవత్సరంలో 3సంవత్సరాల లోపు పిల్లల అడ్మిషన్లు పెంచాలని తెలిపారు. జిల్లాలోని పది ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రికార్డుల నిర్వహణ, లెక్చరర్స్, విద్యార్థుల హాజరుశాతం పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మధార్ పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో ఏసీబీ దాడులు

**వెంచర్ అనుమతి కోసం లంచం డిమాండ్**

**లంచం తీసుకుంటూ ఎంపీడీవో ఎంపీవో ఎంపీడీవో**

**కుమారుడు ద్వారా తీసుకుంటూ పట్టివేత**

**లంచం అడుగుతే ఏసీబీ ని సంప్రదించండి**

**ఏ సి పి డి.ఎస్.పి సాంబయ్య**

*నరసింహుల పేట జూన్ 12 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం అవినీతి నిరోధక శాఖ అధికారులు భారీ స్కెచ్ తో మెరుపుదారులు నిర్వహించారు ఈ దాడుల్లో మండల పరిషత్ కార్యాలయంలో వెంచర్ అనుమతుల కోసం డిమాండ్ చేసి లంచం తీసుకుంటూ ఎంపీడీవో పెనుగొండ రాధిక ఎంపీ ఓ కిన్నరి యాకయ్య ఎంపీడీవో కుమారుడు శుక్రవారం ఎంపీడీవో చాంబర్లో రెడ్ హ్యాండిగా పట్టుకున్నారు ఏసీబీ అధికారులు వివరాల ప్రకారం హైదరాబాద్ కు చెందిన కొందరు వ్యక్తులు మండల పరిధిలోని పడమటి గూడెం గ్రామంలో నాలుగు ఎకరాల భూమి కొనుగోలు చేయగా ఆ భూమికి వెంచర్ అనుమతుల కోసం దరఖాస్తు చేయగా అనుమతులు మంజూరయ్యాయి కాగా అదే గ్రామానికి చెందిన ఒకరు భూమి తనదే అంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేశారు ఇలాంటి భూమి తగాలలో ఎలాంటి సమస్యలు ఉన్న తాము పరిష్కరిస్తామని అధికారులు పేర్కొనడం జరిగిందని దీనిలో భాగంగా బాధితుల నుండి లంచంగా కొంత అమోంట్ మాట్లాడుకుని నేడు 45 వేలు తీసుకు ఉండడంతో ఏసీబీ అధికారులు ఒక్కసారిగా దాడులు చేసి రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నారు వారి చేతికి కెమికల్ టెస్ట్ నిర్వహించగా లంచం తీసుకున్నట్లు రుజువయింది. ఈ దాడుల్లో ఏసీబీ ఇన్స్పెక్టర్ డి రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు మండల కేంద్రంలో ఒక్కసారిగా ఇద్దరు ఉన్నత అధికారులు అవినీతి అక్రమాలు పాల్పడుతూ లంచం తీసుకుంటూ ఏసీబీకి చికనంతో ప్రభుత్వం వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది.



## ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఎండగట్టాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**

*నరసింహుల పేట జూన్ 12 ప్రభాతవార్త*

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఎండగట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన ఉమ్మడి మండల కమిటీ సమావేశానికి మందుల యాకూబ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై



మాట్లాడుతూ పెంచిన నిత్యవసర వస్తువుల ధరలను పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని ప్రభుత్వం పేదల పైన వేస్తున్న భారాలను ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరల కారణంగా సామాన్య ప్రజలపై ఎంతో భారం పడుతుందని రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో అంతులేని హామీ ఇచ్చి నేటి వరకు కూడా ఇచ్చిన ఏ ఒక్క హామీలను కూడా అమలు పరచడం లేదని ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు పరచాలని రాబోయే వర్షాకాలం సీజన్లో రైతుల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని రైతులకు వ్యవసాయ భారం పడకుండా సబ్సిడీపై విత్తనాలు ఎరువులు తక్షణమే పంట పెట్టుబడి సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు ఉమ్మడి మండల కన్వీనర్ గునిగంటి మోహన్ సర్వన్ సురేష్ సుధాకర్ మల్లయ్య లక్ష్మయ్య వీరభద్రం సుమన్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన గోపాలమిత్రకు పశువైద్యుల ఆసరా

*ఇనుగుర్తి, జూన్ 12, ప్రభాతవార్త:*

విధి నిర్వహణలో తీవ్రంగా గాయపడిన గోపాలమిత్రకు పశువైద్యులు అండగా నిలిచి గొప్ప మానవత్వం చాటుకున్నారు. ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం గ్రామానికి చెందిన గోపాలమిత్ర పాశం యాకాంబ్రం ఇటీవల ఓ కోడె దూడకు వైద్యం చేస్తుండగా ఎద్దు బెదరడంతో కాలికి తాడు చుట్టుకుని ప్రమాదవశాత్తు కాలు విరిగింది. ఈ దురదృష్టకర ఘటనపై ఇనుగుర్తి, కేసముద్రం వెటర్నరీ డాక్టర్లు ఎం. రవీందర్, విజయ్ కుమార్ వెంటనే స్పందించారు. డాక్టర్ రవీందర్ ప్రత్యేక చొరవతో ఈ విషయాన్ని మహబూబాబాద్ జిల్లా వెటర్నరీ డాక్టర్ల అసోసియేషన్ దృష్టికి తీసుకెళ్లారు. తోటి సిబ్బందికి సాయం చేయాలన్న ఆయన పిలుపు మేరకు జిల్లా పశువైద్యులంతా స్పందించి విరాళాలు సేకరించి బాధితుడికి ఆర్థిక సాయం అందజేశారు. కష్టకాలంలో తమను ఆదుకున్న డాక్టర్ రవీందర్, విజయ్ కుమార్ లతో పాటు దాతలందరికీ యాకాంబ్రం కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది. ఆపదలో ఉన్న వ్యక్తిని ఆదుకునేందుకు వైద్యులు చూపిన దాతృత్వాన్ని స్థానిక గ్రామస్తులు ప్రశంసించారు.



## అక్రమ ఇసుక డంపులు సీజ్...

*నెల్లికుదురు జూన్ 12 ప్రభాతవార్త :*

అక్రమంగా నిలువ చేసిన ఇసుక డంపులను సీజ్ చేసినట్లు తహసీల్దార్ చందా నరేష్ తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ నెల్లికుదురు మండలంలోని గ్రామంలో అక్రమంగా ఇసుక నిల్వలు ఉన్నాయనే విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం సాయంత్రం రెవెన్యూ ఇన్స్పెక్టర్ డి.రామకృష్ణ, ఎస్సై చిర్ర రమేష్ బాబు తోకలిసి సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. స్థానిక పెద్దలు సాక్షుల సమక్షంలో గ్రామంలోని వేర్వేరు చోట్ల నిబంధనలకు విరుద్ధంగా నిల్వ ఉంచిన మొత్తం 92 ట్రాక్టర్ల అక్రమ ఇసుకను గుర్తించి, అక్కడికక్కడే పంచనామా నిర్వహించి సీజ్ చేసినట్లు తెలిపారు.సీజ్ చేసిన ఇసుకను ప్రభుత్వ నిబంధనల ప్రకారం బహిరంగ వేలం వేయటం జరుగుతుందని తెలిపారు మండలంలో ఇలాంటి అక్రమ ఇసుక తవ్వకాలు, నిల్వలు రవాణాపై నిఘా కొనసాగుతుందన్నారు. నిబంధనలు ఉల్లంఘించి ఇసుకను అక్రమంగా నిల్వ చేస్తే ఎంతటి వారైనా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, మైనింగ్ చట్టాల ప్రకారం కేసులు నమోదు చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా వారి వెంట ఎస్సై చిర్ర రమేష్ బాబు రెవెన్యూ ఇన్స్పెక్టర్ డి రామకృష్ణ జిపిఓ ఉప్పలయ్య రెవెన్యూ, పోలీసు సిబ్బంది ఉన్నారు



# తొర్రూరు వార్త

## కనీస వేతనం అమలు చేయాలి

*నెల్లికుదురు జూన్ 12 ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న స్కావెంజర్ల కు కనీస వేతనం అమలు చేయాలని కోరుతూ ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇసంపల్లి సైదులు ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని



ప్రజాభవన్లో ఇన్చార్జి చిన్నారెడ్డి తోపాటు ముఖ్యమంత్రి కార్యాలయం లో సైతం స్కావెంజర్లు అధిక సంఖ్యలోపాల్గొని వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా వేతనం అమలు చేయాలని ప్రభుత్వం ఇస్తున్న వేతనాలను నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయాలన్నారు అమ్మ ఆదర్శ కమిటీలకు సంబంధం లేకుండా పాఠశాలలో హాజరు రిజిస్టర్ ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు ఉద్యోగ భద్రత కల్పించి కార్మికులకు డ్రెస్ కోడ్ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు కేవలం నెలకు 3000 వేతనంతో జీవనం కొనసాగిస్తున్న స్కావెంజర్ల జీవితాలు అస్తవ్యస్తంగా ఉన్నాయని అనేక కుటుంబాలు పేదరికంలో మగ్గుతున్నాయి అన్నారు ప్రభుత్వం స్పందించి వేతనాలు పెంచాలని విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా ఆయన వెంట రాష్ట్ర నాయకులు నెమ్మది వెంకటేశ్వర్లు కే మల్లేష్ సుధాకర్ ప్రవీణ్ రజిత ఉమా ఐలమ్మ సరోజ సీతమ్మ రజిత ముత్తయ్య తదితరులు ఉన్నారు

## బీఆర్ఎస్ నాయకుడు మునిగంటి కుమార్ కు మాతృవియోగం

**పరామర్శించిన మాజీ ఎంపీ కవిత మాలోత్**

*ఇనుగుర్తి, జూన్ 12, ప్రభాతవార్త:*

ఇనుగుర్తి మండలం చిన్న నాగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మునిగంటి కుమార్ ఇంట్లో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన తల్లి స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యురాలు కవిత మాలోత్ శుక్రవారం హుటాహుటిన చిన్ననాగారం గ్రామానికి చేరుకున్నారు. అక్కడ మృతురాలి పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి అశ్రునయనాలతో నివాళులు అర్పించారు. అనంతరం శోకసంద్రంలో ఉన్న మునిగంటి కుమార్ తో పాటు వారి కుటుంబ సభ్యులను ఆమె ఆప్యాయంగా పలకరించి, ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతురాలి పవిత్ర ఆత్మకు సద్గతులు ప్రాప్తించాలని, ఈ తీరని లోటును తట్టుకునే మనోధైర్యాన్ని ఆ భగవంతుడు కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని ఆమె ప్రత్యేకంగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ కవితతో పాటూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు బేతమల్ల చంద్రయ్య, మద్దెల సుధాకర్, యాకయ్య, బాలాజీ నాయక్ తదితర గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## సర్పంచ్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం..

**జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:**

హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో జెడ్ .పి .హెచ్. ఎస్. పాఠశాల ఉపాధ్యాయ బృందం శుక్రవారం బడిబాట కార్యక్రమాన్ని సర్పంచ్ కె. మధుసూదన్ ఆధ్వర్యంలో



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మధుసూదన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంక్షేమం కోసం మెరుగైన విద్య తో పాటు పౌష్టికాహారా న్ని ,గుడ్లు, రాగిజావ, ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు అందజేస్తున్నారని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేతిరి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అమ్మాయిల కోసం ప్రత్యేకంగా కరాటే శిక్షణను ఇంకా నాణ్యమైన విద్య బోధన ఐ. ఎఫ్. బి. ప్యానెల్ బోర్డు సహాయంతో కంప్యూటర్ విద్యను మొదలైన అన్నింటిని ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్నారని పేర్కొన్నారు. బడి బాటలో భాగం కోరపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని సర్పంచ్ మధుసూదన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులను పి. రాజయ్య, పెండెం శ్రీనివాస్, కుమారస్వామి, విజేందర్ రెడ్డి, క్రాఫ్ట్ టీచర్ శ్రీమాన్, సి .ఆర్ .పి .గుర్రప్పలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణే లక్ష్యం:
## బీజేపీ మండలాధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్

**ప్రభాతవార్త.కమలాపూర్:**

ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఈ నెల 13న 'స్వచ్ఛ పాఠశాల' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం భీంపల్లి గ్రామంలో టిఫిన్ బైఠక్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కమలాపూర్ మండల ఇన్‌ఛార్జ్, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి ఆకుల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడిన బీజేపీ మండలాధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్, నేడు కమలాపూర్ మండలంలోని ప్రతి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలంతా ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు. నేటి ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని, రాబోయే తరాలకు మెరుగైన భవిష్యత్తును అందించేందుకు ఇవి కీలకమని తెలిపారు.అదేవిధంగా ఈ నెల 16న మండలంలోని అన్ని గ్రామాల్లో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి ప్రతి ఇంటిని సందర్శించాలని సూచించారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని తల్లిదండ్రులకు వివరించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ రెండు కార్యక్రమాలను విజయవంతం చేసి, ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యాన్ని గుర్తించి పిల్లలను అక్కడ చేర్పిస్తే మన ఊరి 'మన బడి'ని మనమే కాపాడుకున్న వాళ్లమవుతామని శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు భూపతి ప్రవీణ్, ఎగ్గోజు శ్రీనివాస్, సముద్రాల మొగిలి, మాజీ సర్పంచ్ రాంపురం రమేష్, మహారాజు జగన్నాథం, తోట శ్రీకాంత్, తోట రాంప్రసాద్, కురుమళ్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ పనులపై సమగ్ర విచారణ చేపట్టండి

**నెల్లికుదురు జూన్12 ప్రభాతవార్త :**

గత సర్పంచ్ పాలన సమయంలోగ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేసిన పనులపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ మండలంలోని



సీతారాంపురం గ్రామ సర్పంచ్ ధరావత్ భాస్కర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీడీవో సింగారపు కుమార్ కు గ్రామస్తులతో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ భాస్కర్ మాట్లాడుతూ.. సీతారాంపురం మాజీ సర్పంచ్ గ్రామంలో చేసిన పనులపై విచారణ చేపట్టాలని కోరారు. పనులు చేయకుండానే ఎంబి రికార్డులు చేయించుకున్నారని ఆరోపించారు. చేసిన అన్ని పనులలో అవినీతి జరిగిందని అన్నారు ఈ సందర్భంగా అయన వెంట గ్రామస్తులు సోమయ్య, మల్లయ్య, బ్రహ్మయ్య, వెంకన్న, అంజయ్య, ఐలయ్య, విజయ్,కుమార్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన శ్రేణులు

**నెల్లికుదురు జూన్ 12 ప్రభాతవార్త:**

మహబూబాబాద్ శాసనసభ్యులు డా. భూక్య మురళి నాయక్ జిల్లా



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా దంపతులకు మండలంలోని రత్తిరాం తండా గ్రామానికి చెందిన జిల్లా నాయకులు గుగులోత్ బాలాజీ నాయక్ సర్పంచులు భూక్య వీరన్న జాటోత్ రామ్ సింగ్ ఆధ్వర్యంలో శుక్రవారం క్యాంపు కార్యాలయంలో శాలువాలు, పుష్పగుచ్ఛాలు, జ్ఞాపిక బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారి వెంట ఉప సర్పంచ్ సంతోష్ నాయకులు ఆనంద్, శ్రీనివాస్, రాజు, తదితరులు ఉన్నారు

## సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం మెంబర్ గా రమేష్ కు ఘన సన్మానం..

**జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త**

హుజరాబాద్ పట్టణంలోని స్థానిక టాప్ రా కార్యాలయంలో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం మెంబెర్ గా నియమింపబడిన సబ్బని రమేష్ ను పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ తెలంగాణ ఫిలిం అసోసియేషన్ స్టేట్ ఆర్గనైజర్ సందెల వెంకన్న లు మాట్లాడుతూ హుజురాబాద్ పద్మశాలి ముద్దుబిడ్డ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం సర్టిఫికెట్ పొందడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. సబ్బని రమేష్ గత 20 సంవత్సరాలుగా బిజెపి పార్టీకి కృషి చేస్తున్న ఫలితంగా వారికి ఈ పదవి లభించడం పట్ల హుజురాబాద్ కు గర్వకారణమని, వారి నియామకం వలన హుజురాబాద్ కీర్తి పతాకం రాష్ట్రస్థాయిలో ఎగరవేయడం పట్ల గర్వంగా ఉందని తెలిపారు. ఇకముందు రమేష్ ఇంతకన్నా రెట్టింపు ఉత్సాహంతో పార్టీతో పాటు సమాజానికి సేవ చేస్తూ అదే విధంగా ఫిలిం బోర్డు మెంబర్గా మంచి చిత్రాలను ఆదరణ లభించేటట్టుగా చూడవలసిన బాధ్యత వారి పైన ఉందని, ఫిలిం బోర్డు సెన్సార్ సభ్యుడిగా ఉత్తమ గుర్తింపు పొందాలని ఆకాంక్షిస్తునట్లు పద్మశాలి సంఘం కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు సబ్బని రాజేందర్, బీసీఆజాది ఫెడరేషన్ అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, రిటైర్డ్ ఆర్టీసీ ఎంప్లాయిస్ అధ్యక్షుడు హుజరాబాద్ డివిజన్ మార్త రవీందర్, మండల వీరస్వామి, కుడికాల ప్రభాకర్, గాలి సమ్మయ్య, తాటిపాముల దేవేందర్, కెఆర్ బిక్షపతిలతో పాటు పలువురు పాల్గొన్నారు.




## ఏఎస్ఐ కొడుకు డిసిపిగా పదోన్నతి

**కొత్తగూడ జూన్ 12 ప్రభాతవార్త :**

కొత్తగూడ పోలీస్ స్టేషన్. ఇక్కడ ప్రతిరోజూ ఉదయం ఏఎస్ఐ బుద్దె సదానందం డ్యూటీలో చేరగానే, ఆయన కళ్లు ఎప్పుడూ ఒకే చోట ఆగుతాయి. తన ఫోన్లో ఉన్న కొడుకు సంతోష్ చంద్ర ఫోటో మీద.....

ఒక తండ్రిగా ఆయన కూడా పోలీసు శాఖలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారు. ఎండలో రోడ్ల మీద ట్రాఫిక్ కంట్రోల్ చేయడం దగ్గర నుంచి, శాంతిభద్రతల పరిరక్షణ వరకు ఆయన పడ్డ ప్రతి కష్టం వెనుక ఒకటే లక్ష్యం ఉండేది. నేను పడ్డ ఈ కష్టం నా కొడుకు పడకూడదు.. అతడు సమాజంలో గౌరవప్రదమైన హోదాలో ఉండాలి అని, అది తండ్రి నమ్మిన నిబద్ధత. అది కొడుకు కన్న కల. అస్సాంలో ఏసీపీగా పనిచేస్తున్నప్పుడు సంతోష్ ఎన్నో రాత్రులు




నిద్రపోకుండా దేశసేవలో గడిపాడు.ఆ కష్టాన్ని చూసినప్పుడు తండ్రి మనసు గర్వంతో ఉప్పొంగేది. ఇప్పుడు అదే కొడుకు.. భోపాల్‌లో డీసీపీగా పగ్గాలు చేపట్టినప్పుడు, సదానందం తన యూనిఫాం సరిచేసుకుని, తన కొడుకు ఫోటో వైపు చూసి కళ్లు తుడుచుకున్నారు. అది ఓటమి కన్నీళ్లు కాదు. పండించిన పంటను చూసి రైతు పొందే తృప్తి భోపాల్‌లో డీసీపీ యూనిఫాంలో సంతోష్ చంద్ర ఆపై స్టేషన్‌లో తోటి పోలీసులు సదానందాన్ని అభినందిస్తుంటే ఆయన కళ్లల్లో మెరిసే సంతోషం కొత్తగూడ పోలీస్ స్టేషన్లో ఇప్పుడు పాత పరిచయస్థులు, తోటి పోలీసులు వచ్చి సార్ మీ కొడుకు డీసీపీ అటగా.. గ్రేట్ సార్ అని షేక్ హ్యాండ్ ఇస్తుంటే.. సదానందం తన చేతులు జోడించి నవ్వుతున్నారు. ఒక ఏఎస్ఐగా ఆయనకు లభించిన అతిపెద్ద రివార్డు ఇదే..తండ్రి ఖాకీ చొక్కాపై పడ్డ చెమట చుక్కలు.. కొడుకు భుజాల మీద మెరిసే డీసీపీ స్టార్ల రూపంలోకి మారాయి.. కష్టపడితే కచ్చితంగా ఫలితం ఉంటుందని ఈ తండ్రీకొడుకులు లోకానికి మరోసారి చాటి చెప్పారు.

## ప్రగతి స్కాలర్‌షిప్ కు వెన్నెల ఎంపిక

**కేసముద్రం, జూన్ 12, ప్రభాతవార్త**

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, కేసముద్రానికి చెందిన విద్యార్థిని జి. వెన్నెల ప్రతిష్ఠాత్మకమైన ఏఐసీటీఈ ప్రగతి స్కాలర్‌షిప్-2025 కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఈ. మల్లికార్జున్ తెలిపారు.అఖిల భారత సాంకేతిక విద్యా మండలి ఆధ్వర్యంలో బాలికల ఉన్నత సాంకేతిక విద్యను ప్రోత్సహించేందుకు అందజేసే ఈ స్కాలర్‌షిప్ ద్వారా జి. వెన్నెలకు ప్రతి విద్యా సంవత్సరానికి రూ.50,000/ ఆర్థిక సహాయం అందనుందని, ఈ ఆర్థిక సహాయం ప్రస్తుత విద్యా సంవత్సరంతో పాటు ద్వితీయ, తృతీయ సంవత్సరాలలో కూడా కొనసాగుతుందని తెలిపారు.విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకుంటూ ఇటువంటి జాతీయ స్థాయి స్కాలర్‌షిప్‌లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



కళాశాల నోడల్ అధికారి బి. సత్యనారాయణ మాట్లాడుతూ స్కాలర్‌షిప్ పథకాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ద్వారా మరింత మంది లబ్ధి పొందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, సహ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ వెన్నెలకు శుభాకాంక్షలు తెలిపారు.

# చదువుతో పాటు సంస్కారం అందించే దిక్సూచి శ్రీ సరస్వతి శిశు మందిర్

## ఇల్లంద లో ఘనంగా పాఠశాల ప్రారంభోత్సవం

**వర్ధన్నపేట/జూన్ 12 ప్రభాత వార్త**



ప్రస్తుత ఆధునిక కాలంలో విద్యార్థులకు పాఠ్యపుస్తక జ్ఞానంతో పాటు, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు నైతిక విలువలను అందించడం అత్యంత అవసరమని కేంద్ర, ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం అన్నారు. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'శ్రీ సరస్వతి శిశు మందిర్' (ఇంగ్లీష్ మీడియం) పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది.

**ప్రారంభోత్సవం , ప్రత్యేక పూజలు :**ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈగ మల్లేశం, ముందుగా సరస్వతి మాత చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నూతన తరగతి గదులను ప్రారంభించారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, సమాజ శ్రేయస్సును ఆకాంక్షి స్తూ వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక చండీయాగాన్ని నిర్వహించారు.

**సనాతన ధర్మానికి ప్రతీక :**ఈ సందర్భంగా ఈగ మల్లేశం మాట్లాడుతూ, శ్రీ సరస్వతి విద్యాపీఠాలు సనాతన ధర్మానికి, భారతీయ హిందూ సంస్కృతికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని కొనియాడారు. రాబోయే తరాలకు సరస్వతి శిశు మందిర్ ఒక దిక్సూచిలా పనిచేస్తోంది. కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం , పెద్దల పట్ల గౌరవం వంటి సద్గుణాలను పెంపొందించడంలో ఈ సంస్థలు విశేష కృషి చేస్తున్నాయి అని ఆయన అన్నారు.

**ఉత్తమ పౌరుల రూపకర్తలు**

చదువుతో పాటు సంస్కారాన్ని అందించే చదువుల తల్లి గా సరస్వతి శిశు మందిర్ గుర్తింపు పొందిందని ఆయన అభివర్ణించారు. నేటి పోటీ ప్రపంచంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే విద్యతో పాటు విలువలు కూడా అవసరమని, ఆ రెండింటిని సమన్వయం చేస్తూ సమాజానికి ఆదర్శ ప్రాయమైన వ్యక్తులను తీర్చిదిద్దడంలో ఈ విద్యాసంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. జ్ఞానం, సంస్కారం, దేశభక్తి అనే మూడు స్తంభాలపై ఈ విద్యా వ్యవస్థ ముందుకు సాగుతోందని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు, గ్రామ ప్రముఖులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామైక్య సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ

**నడికూడ,జూన్ 12(ప్రభత వార్త):**

మండలం ముస్త్యాలపల్లి గ్రామ సర్పంచ్ మేకమల్ల వెంకటేష్ ఆధ్వర్యంలో గ్రామైక్య సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ముఖ్యఅతిథిగా ఎంపీడీవో రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని మహిళా సంఘ సభ్యుల ఆర్థిక అభివృద్ధికి, శిక్షణ, నైపుణ్యానికి గ్రామైక్య సంఘ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. గ్రామంలోని మహిళ స్వయం సహాయక సంఘాల సభ్యులుఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొట్ల శ్యామల, పంచాయతీ కార్యదర్శి డి. కరుణాదేవి, ఏఎంసి డైరెక్టర్ ఎం డి రంజాన్, ఫీల్డ్ అసిస్టెంట్ శీను, వివో అధ్యక్షురాలు సుజాత, వివోఏ విమల, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు బొట్ల రవీందర్



# ఓపెన్ హార్ట్ సర్జరీ లేకుండా కాథెటర్ ద్వారా వాల్వ్ మార్పిడి

## యశోద హాస్పిటల్స్ డాక్టర్ బి వెంకట్ రెడ్డి, ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్

**జూన్ 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

యశోద హాస్పిటల్స్ లో ఓపెన్ హార్ట్ సర్జరీ లేకుండా కాథెటర్ ద్వారా వాల్వ్ మార్పిడి ద్వారా అత్యంత ఆధునిక చికిత్స చేయబడుతుందని డాక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు. హన్మకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ అత్యంత అరుదైన టీఏవీఐ ప్రక్రియతో తీవ్రమైన గుండె వాల్వ్ వ్యాధికి హైదరాబాద్ మలక్ పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు అత్యంత అరుదైన, అత్యాధునిక ట్రాన్స్‌కాథెటర్ అయోర్టిక్ వాల్వ్ ఇంప్లాంటేషన్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించి, ప్రాణాపాయ స్థితిలో ఉన్న 75 ఏళ్ల వృద్ధ రోగికి నూతన జీవితం ప్రసాదించారు. అయోర్టిక్ స్టెనోసిస్ అనేది గుండెలోని అయోర్టిక్ వాల్వ్ తీవ్రమైన స్థాయిలో కుంచించుకుపోయే వ్యాధి. ముఖ్యంగా వృద్ధుల్లో వాల్వ్‌పై కాల్షియం పేరుకుపోవడం వల్ల రక్తప్రసరణకు ఆటంకం ఏర్పడి శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, ఛాతినొప్పి, గుండె వైఫల్యం, స్పృహ కోల్పోవడం వంటి తీవ్రమైన సమస్యలు తలెత్తుతాయి. సమయానికి చికిత్స చేయకపోతే ప్రాణాపాయం సంభవించే ప్రమాదం ఉంటుంది. వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేటకు చెందిన 75 ఏళ్ల వంటేరు మల్లయ్య అనే రోగి తీవ్ర డీజెనరేటివ్ బైకస్పిడ్ అయోర్టిక్ వాల్వ్ వ్యాధి, తీవ్రమైన కాల్సిఫిక్ అయోర్టిక్ స్టెనోసిస్ సమస్యతో బాధపడుతూ మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఆశ్రయించారు. సమగ్ర వైద్య పరీక్షలు, గుండె రక్తనాళాల పరీక్ష (సీఏజీ) అనంతరం వైద్యులు టీఏవీఐ ప్రక్రియను సూచించారు. అత్యాధునిక గుండె వాల్వ్ మార్పిడి ప్రక్రియ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మలక్‌పేట్‌కు చెందిన డా. వెంకట్ రెడ్డి బి., కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ ఆధ్వర్యంలో 2026 ఫిబ్రవరి 4న అత్యంత ఆధునిక టీఏవీఐ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారు. ప్రక్రియలోని



ముఖ్యాంశాలుఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం లేకుండా కాథెటర్ ద్వారా వాల్వ్ మార్పిడిమెరిల్ మైవాల్ కృత్రిమ అయోర్టిక్ వాల్వ్ విజయవంతంగా అమరిక వాల్వ్‌పై ఉన్న ఒత్తిడి (గ్రేడియెంట్) 70 ్ధబ్ణీ నుంచి 9 ్ధబ్ణీకు తగ్గింపు ప్రక్రియ అనంతరం ఎటువంటి వాల్వ్ లీకేజ్ లేకపోవడం, వెంటనే మెరుగైన గుండె పనితీరు సాధించడం శస్త్రచికిత్స అనంతరం రోగిని ఐసీసీయూలో ఉంచి ప్రత్యేక వైద్య పర్యవేక్షణ అందించారు.శస్త్రచికిత్స అనంతర చికిత్స శస్త్రచికిత్స అనంతరం రోగికి:ఇంటెన్సివ్ క్రిటికల్ కేర్ పర్యవేక్షఐవి ద్రవాలు, బ్రాడ్‌స్పెక్ట్రమ్ యాంటీబయాటిక్స్ డయాబెటిస్ నియంత్రణ, ఇన్సులిన్ థెరపీరక్తపోటు నియంత్రణ పోషకాహార మరియు సహాయక చికిత్స అందించగా రోగి క్రమంగా కోలుకుని స్థిర స్థితికి చేరుకున్నాడు.రోగి రేడియేషన్ మరియు కీమోథెరపీని విజయవంతంగా పూర్తిచేశారు. తీవ్రమైన రేడియేషన్ సంబంధిత దుష్ప్రభావాలు కనిపించలేదు. చికిత్స మొత్తం సమయంలో రోగి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా కొనసాగింది. తదుపరి వజైనల్ బ్రాకీథెరపీ ఫాలోఅప్ సూచనలతో డిశ్చార్జ్ చేశారు. విజయవంతమైన ఫలితం : అత్యంత అరుదైన టీఏవీఐ ప్రక్రియ విజయవంతంగా పూర్తితీవ్రమైన అయోర్టిక్ వాల్వ్ అడ్డంకి తొలగింపుగుండెకు రక్తప్రసరణ గణనీయంగా మెరుగుదఎటువంటి శస్త్రచికిత్సానంతర సమస్యలు లేకపోవడం, వృద్ధ రోగిలో వేగవంతమైన కోలిరోగి స్థిరమైన ఆరోగ్య పరిస్థితితో డిశ్చార్జ్వైద్యుల అభిప్రాయాలు' 'తీవ్రమైన కాల్సిఫిక్ అయోర్టిక్ స్టెనోసిస్ వృద్ధుల్లో ప్రాణాపాయ స్థితికి దారితీసే వ్యాధి. టీఏవీఐ వంటి ఆధునిక ప్రక్రియల ద్వారా ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం లేకుండా గుండె వాల్వ్‌ను విజయవంతంగా మార్చవచ్చు. ఈ కేసులో రోగి చాలా వేగంగా కోలుకోవడం ఆనందంగా ఉంది.""వృద్ధ రోగుల్లో గుండె సంబంధిత చికిత్సలతో పాటు ఇతర ఆరోగ్య సమస్యలను కూడా సమర్థంగా నిర్వహించడం అవసరం. సమన్వయ వైద్య సేవల వల్ల ఈ రోగి పూర్తిగా కోలుకుని ఆరోగ్యంగా డిశ్చార్జ్ అయ్యారు." అని అన్నారు.డా. కృష్ణమోహన్ రెడ్డి.జి, సీనియర్ కన్సల్టెంట్ జనరల్ ఫిజీషియన్ !! డయాబెటాలజిస్ట్, యశోదా హాస్పిటల్స్, మలక్‌పేట్.ఈ కేసు ప్రాధాన్యత ప్రాణాపాయ స్థాయిలో ఉన్న తీవ్రమైన అయోర్టిక్ వాల్వ్ వ్యాధికి చికివృద్ధ రోగిలో ఓపెన్ హార్ట్ సర్జరీకి ప్రత్యామ్నాయంగా టీఏవీఐ నిర్వహఅత్యంత అరుదైన, అత్యాధునిక గుండె వాల్వ్ మార్పిడి ప్రక్రియ విజయవంతంవాల్వ్ గ్రేడియెంట్ 70 ఎం ఎం హెచ్ జి నుంచి 9 ఎం ఎం హెచ్ జి కు తగ్గింపుఅత్యల్ప గాయంతో వేగవంతమైన కోలితెలంగాణలో అత్యాధునిక కార్డియాక్ ఇంటర్వెన్షన్ సేవల సామర్థ్యానికి నిదర్శనంమలక్‌పేట్, యశోదా ఆసుపత్రి యాజమాన్యం స్పందన ఈ విజయవంతమైన టీఏవీఐ ప్రక్రియ తమ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న అత్యాధునిక గుండె వైద్య సేవలు, నిపుణుల వైద్య బృందం, మరియు అంతర్జాతీయ ప్రమాణాల సాంకేతిక సదుపాయాలకు నిదర్శనమని మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యం పేర్కొంది. మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రస్తుతం తెలంగాణలో అత్యాధునిక ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ, స్ట్రక్చరల్ హార్ట్ ఇంటర్వెన్షన్స్, మరియు క్లిష్ట గుండె సంబంధిత చికిత్సలకు ప్రముఖ కేంద్రంగా ఎదిగిందని ఆసుపత్రి డైరెక్టర్ శ్రీ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ శ్రీ కె. శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ శ్రీనివాస్ చిదుర తెలిపారు. అత్యాధునిక క్యాథ్ ల్యాబ్స్, అనుభవజ్ఞులైన కార్డియాలజిస్టులు, 24 గంటల క్రిటికల్ కేర్ సదుపాయాలు, సమగ్ర వైద్య బృందం సమన్వయంతో అత్యంత క్లిష్టమైన గుండె వ్యాధులకు కూడా ప్రపంచ స్థాయి చికిత్సను అందిస్తున్నామని తెలిపారు. రోగి భద్రత, అత్యుత్తమ ఫలితాలు, మరియు సాంకేతిక ఆధారిత వైద్య సేవలే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి

## హనుమకొండ

## జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**కాజిపేట్ మండల్ జూన్12(ప్రభాతవార్త)**

పారిశ్రామిక ప్రదేశాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలని కలెక్టర్ చాహత్ బాజ్ పాయిపిలుపునిచ్చారు.ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినం నేపథ్యంలో శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగాఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్మాట్లాడుతూ,హనుమకొండ, కాజీపేట పరిధిలోని పారిశ్రామిక ప్రాంతాల్లో, షాపుల్లో, ప్రమాదకర ప్రాంతాల్లో కార్మిక శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీసు యూనిట్, చైల్డ్ హెల్ప్ లైన్, స్వచ్ఛంద సంస్థల సహకారంతో స్పెషల్ డ్రైవ్నిర్వహించాలన్నారు.14 ఏళ్లలోపు బాల బాలికలు పని చేస్తున్నట్లు గుర్తిస్తే బాల కార్మిక నిర్మూలన చట్టం ప్రకారం సంబంధిత యాజమానులపై చట్ట ప్రకారం కేసు



నమోదు,చేయాలన్నారు.18 ఏళ్లలోపు బాల బాలికలు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే బాలల న్యాయ చట్టం ప్రకారం యాజమానులపై కేసులు నమోదు చేయాలన్నారు. కార్యాచరణ ప్రకారం స్పెషల్ డ్రైవ్ బృందాలకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారు అత్యవసర పరిస్థితుల్లో వినియోగించే వాహనాన్ని వినియోగించు కోవాలని సూచించారు.ఈ సంవత్సరము బాల కార్మిక వ్యతిరేక దినం సందర్భంగా నిర్వహించే క్యాంపెయిన్ అంశం న్యాయమైన బాల్యం బాలలకు, గౌరవప్రదమైన ఉపాధి పెద్దలకు అనేది దృష్టిలో ఉంచుకొని ఏ రంగంలో కూడా బాల కార్మికులు ఉండకూడదని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో బాల కార్మిక రహిత జిల్లా ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్సీఎల్పీ డైరెక్టర్ బుర్ర అశోక్, బాలల సంక్షేమ సమితి సభ్యులు డాక్టర్ పరికి సుధాకర్, బాలల పరిరక్షణ విభాగం ఇంచార్జి అధికారి ఎస్.ప్రవీణ్ కుమార్, ఎఫ్ఎంఎం ఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్, ప్రోగ్రాం మేనేజర్ కరుణ, ప్రొటెక్షన్ ఆఫీసర్ మోనిక,చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ భాస్కర్, ఓఆర్ డబ్ల్యు విజయ్ కుమార్, సీత తదితరులుపాల్గొన్నారు.గురుకుల విద్యార్థిని అభినందించిన కలెక్టర్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల (గొలిదొడ్డి)లోఇంటర్మీడియట్ విద్యలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడయ్యి ఇటీవల జాతీయ స్థాయిలో నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్ లో ఐఐటీ లో సీట్ సాధించిన పెరుమాండ్ల మనస్విత్ ను కలెక్టర్ చాహత్ బాజ్ పాయి కలెక్టరేట్ లో అభినందించారు, జిల్లా బాలల పరిరక్షణ రక్షణ విభాగంలో ఔట్ రీచ్ వర్కర్ గా పని చేస్తున్న విజయ్ కుమార్ కుమారుడు మనస్విత్ సాధించిన ప్రగతిని పలువురుఅభినందించారు.